www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 27 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 31 , పేజీలు : 12 వెల:రూ.5/-



మైనారిటీ సంక్షేమ వసతి గృహం ఆవరణలో కోటి 40 లక్షలతో నిర్మించిన కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

### యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి

### డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

### అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు

- స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత
- ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే
- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్,జూన్ 26( వెలుతురు): మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నటులు రామ్ చరణ్, విజయ దేవరకొండ , నిర్మాత దిల్ రాజ్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చేవెళ్ల బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పలు రకాల స్టాళ్లను పరిశీలించారు. తెలంగాణను డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని ఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం




ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధరణ అయితే, ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తారు. అలాగే తెలంగాణ ఎఫ్‌డీసీ, తెలుగు చిత్ర పరిశ్రమ తరపున కోరుకునేది ఒక్కటే. అలాంటిది ఇక్కడ జరిగిందని



## తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

# బోనాలు

### తొలి బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ

### హైదరాబాదులో ప్రారంభమైన ఆషాఢమాస బోనాలు

హైదరాబాద్ వెలుతురు జూన్ 26: అమ్మకు బోనం... తల్లికి బోనం అంటూ ఆషాఢమాస బోనాలు షురూ అయ్యాయి. బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి. తొలి బోనాన్ని, పట్టు వస్త్రాలను అమ్మకు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ అందజేశారు. పోతురాజుల విన్యాసాలు అబ్బురపరిచాయి. భక్తిశ్రద్ధలతో వేల సంఖ్యలో భక్తులు

## నగరంలో ఆషాడ బోనాల సందడి

### గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత



హైదరాబాద్,జూన్ 26( వెలుతురు): ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల



## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

### చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా

### ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క

ములుగు,జూన్26( వెలుతురు): తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

- జూరాల రోప్ తెగిపోవడమే నిదర్శనం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు



హైదరాబాద్,జూన్ 26( వెలుతురు): ప్రాజెక్టుల నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రమాదంలో పడిందని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. జూరాల రోప్ 9వ నంబర్ గేట్ తెగిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయలేదని, మెయింటెనెన్స్ పనులు చేయించడంలో నిర్లప్తత స్పష్టంగా

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

- 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా
- నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి



నిజామాబాద్,జూన్26( వెలుతురు): నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన..

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

### రూ.180.38 కోట్ల మెడికల్ రియంబర్స్‌మెంట్ విడుదల

### దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

హైదరాబాద్,జూన్26( వెలుతురు): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌గా ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్



## తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం జాతర

### లోయర్ ట్యాంక్ బండ్ లో శ్రీశ్రీశ్రీ కనకాల కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు జూన్ 26: తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ లో శ్రీశ్రీశ్రీ కనకాల కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం
- ఎపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు
- డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు
- అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం
- గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు







గుంటూరు,జూన్ 26( వెలుతురు): రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే

## రాజమహేంద్రి అంటేనే

# గోదావరి

- ఎందరో మహానుభావులకు జన్మస్థానం
- పర్యాటక రంగంతో ఏటా 4లక్షల మందికి ఉపాధి
- అఖండ గోదావరికి శంకుస్థాపనలో డిప్యూటీ సిఎం పవన్



రాజమహేంద్రవరం, జూన్26 ( వెలుతురు): రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి

## మైనారిటీ సంక్షేమ వసతి గృహం ఆవరణలో కోటి 40 లక్షలతో నిర్మించిన కామన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 26:**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మైనారిటీ సంక్షేమ వసతి గృహం ఆవరణలో కోటి 40 లక్షలతో నిర్మించిన మైనారిటీ కామన్ సర్వీస్ సెంటర్ ను ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపి నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు తో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, వసతులను సద్వినియోగం చేసుకొని పురోభివృద్ధి సాధించాలని సూచించారు. కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, అధికారులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బోనాలు

అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... ఆషాఢ బోనాలు సంస్కృతీ, సాంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తాయని వ్యాఖ్యానించారు. జగదాంబ అమ్మవారి ఆశీర్వాదాలు తెలంగాణ ప్రజలపై, రాష్ట్ర ప్రభుత్వంపై ఉండాలని కోరుకున్నట్టు చెప్పారు. శ్రీ శ్రీ శ్రీ జగదాంబ మహంకాళి గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర సభాపతి ప్రసాద్ కుమార్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లతో కలసి పాల్గొన్నారు. కొన్ని వందల సంవత్సరాల నుండి జంట నగరాల్లో వైభవోపేతంగా బోనాల సాంప్రదాయం కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ. 20 కోట్ల రూపాయలు కేటాయించి, ముందుగానే అందజేశారని వివరించారు. గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉందన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి బోనాల పండుగ ప్రాముఖ్యత పట్ల హైదరాబాద్ మహానగరానికి ప్రజలు, భక్తులు తరలివస్తున్నారన్నారు. అమ్మవారికి తొలి బోనం సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. అలాగే ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అమ్మవారికి సమర్పించే బోనాలలో భక్తులకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించినట్టు చెప్పారు. నెలరోజుల పాటు బోనాల నిర్వహణ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాటు చేశామన్నారు. ఈ బోనాల కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్, కమిషనర్ వెంకటరావు, హైదరాబాద్ సీపీ ఆనంద్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో ఆషాడ బోనాల సందడి

సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.

## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు.ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్టాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త

బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం క్లియర్ చేసింది. మొత్తంగా రూ.180.38 కోట్ల బిల్లులు విడుదల చేయడం ద్వారా దాదాపు 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊపిరి పీల్చుకునే అవకాశం లభించింది. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వంపై భారీ ఆర్థిక భారం ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుండగానే, ఉద్యోగుల ఆరోగ్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను ప్రాధాన్యతతో పరిష్కరించారు. 2023 మార్చి 4 నుండి 2025 జూన్ 20 వరకు పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులను సమగ్రంగా పరిశీలించి ఈ మొత్తాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాలు, పింఛన్ హక్కుదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అభినందించాయి. ప్రభుత్వ నిబద్ధతను ఈ చర్య ప్రతిబింబించిందని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం మారిన సందర్భాల్లో ఈ విధంగా వెంటనే స్పందించిన ఉదాహరణలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైఖరితో నష్టపోయిన వర్గాలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సానుకూల చర్యలు కూడా ఆశించదగిన వాతావరణం ఏర్పడిందని ఉద్యోగులు, పింఛనర్లు తెలిపారు. బోనాలు పండగ ప్రారంభమైన వేళ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రూ.180.30 కోట్ల మేర మెడికల్ బకాయిలను క్లియర్ చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. దీంతో 26,519 మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట లభించనుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలోని పెండింగ్ బిల్లులనూ క్లియర్ చేసినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ భారీఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులకూ ప్రాధాన్యత ఇస్తూ ఈ బకాయి నిధులు విడుదల చేసినట్లు భట్టి విక్రమార్క సోదాహరణగా విపులీకరించారు. కాగా, పెండింగ్ బకాయిలు విడుదల చేయడంపై ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు స్పందించారు. బోనాల వేళ శుభవార్త చెప్పారంటూ వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి

తెలిస్తే, వారిని ఇండస్ట్రీలో అడుగు పెట్టకుండా నిషేధించాలి. అప్పుడే సమాజానికి సందేశం వెళ్తుంది. ఎఫ్‌డీసీ తరపున చిత్ర పరిశ్రమ పెద్దలతో మాట్లాడి తెలుగు సినిమాలోనూ పాటించేలా చేస్తాం. ఇది మన కర్తవ్యం. డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చడానికి మనమంతా ప్రతిజ్ఞ చేయాలి' అని దిల్‌రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నటుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. 'నేనో చిన్న ప్రపంచంలో బతుకుతా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. నేను విశాఖ పోర్ట్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు యాంటీ డ్రగ్ క్యాంపెయిన్ గురించి బైట్ ఇవ్వమని ఓ పోలీస్ ఆఫీసర్ అడిగారు. గౌరవం కొద్దీ ఇచ్చాను. కానీ, ఇప్పుడు ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసిన తర్వాత కొంతమంది పోలీస్ ఆఫీసర్‌లను కలిశా. వారు చెప్పిన విషయాలు విని, కచ్చితంగా దీనిపై మాట్లాడాలనిపించింది. దీనిని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం అవసరం లేదు. యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలు. కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిష్యత్‌ను నాశనం చేయాలని అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి వాటికి అలవాటు పడితే కోలుకోవడం చాలా కష్టం. మీ స్నేహితులు డ్రగ్స్ అలవాటు చేస్తే వారికి దూరంగా ఉండాలి. మనమంతా ఆరోగ్యంగా ఉండాలి. వ్యాయామం చేయాలి. మన తల్లిదండ్రులు గౌరవంగా ఉండేలా చూడాలి. విజయం, డబ్బు, గౌరవం లేని పని చేయటం అనవసరం'అని చెప్పుకొచ్చారు. అనంతరం రామ్‌చరణ్ మాట్లాడుతూ.. 'మీ వయసులో ఉన్నప్పుడు అవగాహన కార్యక్రమాలకు స్కూల్ తరపున వెళ్లేవాడిని. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు. గతంలో కొన్ని స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారని తెలిసి బాధేసింది. అప్పుడు నేను తండ్రిని కాదు. ఇప్పుడు నేనూ ఒక తండ్రిని. ఒక విజయవంతమైన సినిమా చేసినప్పుడు ఎంతో గర్వంగా ఉంటుంది. పరీక్షల్లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటే గొప్పగా ఉంటుంది. స్నేహితులతో కలిసి సాయంత్రం ఆడుతుంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. రోజూ వ్యాయామం చేస్తూ నచ్చిన పని చేసుకుంటూ, కుటుంబంతో హ్యాపీగా ఉండండి. మన కుటుంబంతో మొదలు పెట్టి స్కూల్, సమాజం బాగుచేసుకుందాం. ఈ విషయంలో పోలీస్‌శాఖ కృషిని ప్రశంసిస్తున్నా. ప్రతి ఒక్కరూ ఒక్కో సైనికుడిలా మారదాం.. డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం' అని అన్నారు.

### స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత

స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు. శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందించేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. సబ్జెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం జాతర

దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం సందర్భంగా శుభాకాంక్షలు బోనం ఎత్తుకొని అమ్మవారిని తెలంగాణ ప్రజలందరినీ చల్లగా చూడాలని కుమ్మర్ల హైదరాబాద్ సంప్రదాయాలకు అనుగుణంగా ఈరోజు నుండి 24 జూలై వరకు నెల రోజుల పాటు ఆషాఢ మాస బోనాలు జరుగుతాయి గురువారం రోజున గోల్కొండ బోనాలు ,1 బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, 13 ఉజ్జయిని మహంకాళి ఆలయంలో,20 లాల్ దర్వాజా బోనాలు జరుపుకుంటున్నాం అందరూ అమ్మవారి ఆశీర్వాదం పొందాలని నెత్తిమీద బోనం ఎత్తుకుంటాం మట్టి బోనం మన సంప్రదాయం.. ఇది కుల వృత్తుల మీద ఆధారపడుతున్న కుమ్మర్ల కు ఆర్థికంగా ఉండడమే కాక..అమ్మవారికి మట్టి బోనం సమర్పించడం మన సంప్రదాయం ఆనవాయితీ Hmda గ్రౌండ్ హైమాక్స్ పక్కన బీసీ కుల వృత్తుల మేళ పెట్టినం అందులో మన కుమ్మర్ల



కుండలు ఉన్నాయి ఉగాది నాడు కుండ చాయ్ కప్పు , వాటర్ సిస ,ఇతర మట్టి వస్తువులు అందరికీ పంపా..చాలా ప్రచారం జరిగింది కుమ్మర్ల వృత్తి రక్షణకు రాబోయే కాలంలో గుజరాత్ లో ఉన్న సాంకేతిక తెలుసుకోవడానికి ప్రతినీదులు పంపి ఇక్కడ కూడా శిక్షణ ఇప్పిస్తాం.. కుమ్మర్లకు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పెరిగేలా యాంత్రీకరణ చేస్తూ శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది ఇది మీరు ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుంది హైదరాబాద్ ప్రజలు అన్ని గ్రామాల నుండి చట్టాలను పిలుచుకొని ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు జరుపుకోవాలి అమ్మవారిని ప్రార్థిస్తూ మీ





అందరికీ ఆషాఢ మాస బోనాలు శుభాకాంక్షలు..

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ది పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు. ఈగల్ పేరుతో గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా డేగకన్ను వేశామని చెప్పుకొచ్చారు. 26 జిల్లాల్లో నార్కొటిక్ సెల్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈగల్ సెల్స్, టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు, స్కూళ్లలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. మద్యం ఆదాయంలో 2 శాతాన్ని గంజాయి నిర్మూలనకు ఖర్చు చేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వం గంజాయి కట్టడిపై దృష్టి పెట్టలేదని సీఎం చంద్రాబాబు అన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడితే గతంలో తెదేపా కార్యాలయంపై దాడి చేశారని మండిపడ్డారు. గంజాయి, డ్రగ్స్‌పై యుద్ధాన్ని ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఎవరు అడ్డువచ్చినా తొక్కుకుంటూ పోతామన్నారు. యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'రాబోయే రోజుల్లో ముఠా కక్షలకు వీల్లేదు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ తెదేపా. మతసామరస్యాన్ని కపాడుతాం. విద్వేషాలు రెచ్చగొట్టేవారిని అణిచివేస్తాం. గంజాయి బ్యాచ్‌కు సహకరించిన వారికి గుణపాఠం చెబుతాం. గంజాయిని నిర్మూలించడం ప్రభుత్వం బాధ్యతే కాదు... అందరు కలిసి చర్యలు తీసుకోవాలి. ప్రతిపక్షాలు కూడా ముందుకురావాలి. ప్రజల్ని మెప్పించి ఓట్లు వేయించుకోండి.. తప్పుడు పనులతో రాజకీయ లబ్ది పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశంలో మొత్తం గంజాయి సాగులో 50శాతం ఏపీ, ఒడిశా నుంచే పండించారు. నాడు ఈ కార్యకలాపాలకు విశాఖ కేంద్రంగా ఉండటం బాధ కలిగించిందని సీఎం అన్నారు. ' గంజాయికి బానిసలవ్వడం వల్ల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. గంజాయి వినియోగం వల్ల అసాంఘిక చర్యలకు పాల్పడుతూ జీవితం నాశనం చేసుకుంటున్నారు. మెడికల్ షాపుల్లోనూ మత్తుపదార్థాలు అమ్ముతున్నారు. 'ఈగల్' పేరుతో గంజాయిపై రాష్ట్ర వ్యాప్తంగా డేగ కన్ను ఉంటుంది. ఇప్పటికైనా మారకపోతే రాష్ట్రంలో ఉండేందుకు అర్హత లేదు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే.. అదే వారికి చివరి రోజు అవుతుంది. 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. 1972కు మెసేజ్ పంపితే కాపాడే బాధ్యత తీసుకుంటాం. మద్యం ఆదాయంలో 2శాతం డ్రగ్స్ నిర్మూలనకు ఖర్చు చేస్తాం. రాష్ట్రంలోని 3 ప్రాంతాల్లో 56 డీఅడిక్షన్ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి సినీనటులు కూడా ముందుకురావాలి. ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజమహేంద్రి అంటేనే గోదావరి

నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. 'ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది పర్యటకులు పెరిగే అవకాశముంది. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్



అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు.

అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

# తెలంగాణ బోనాలు సంస్కృతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి





గురువారం రోజున ఆదిలాబాద్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి అదేవిధంగా వివేక్ గారికి మొట్టమొదటిసారిగా జిల్లాకు చేసిన సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సన్మానించడం జరిగింది

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 26:**

## ప్రాజెక్టుల నిర్వహణలో సర్కార్ నిర్లక్ష్యం

కనిపిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. జూరాలకు వరద ఉద్ధృతి దృష్ట్యా ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలని సూచించారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కెటిఆర్ కోరారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఒక్క ఇటుక పేర్చడం కూడా చేతకాని ముఖ్యమంత్రికి కనీసం ఉన్న ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే జూరాల ప్రాజెక్టు డేంజర్‌లో పడిందని ఆరోపించారు. ప్రతిఏటా వరద వస్తుందని తెలిసినా స్పిల్ వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో రేవంత్ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, మంత్రులు ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని అన్నారు. ఇప్పటికే ఈ ప్రభుత్వ అసమర్థత వల్ల ఎస్.ఎల్.బి.సి టన్నెల్ కుప్పకూలి ఎనిమిది మంది నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెద్దవాగుకు గండిపడి 16 గ్రామాలు ముంపునకు గురయ్యాయని, వట్టెం పంప్ హౌజ్ మునిగిపోయిందని, సుంకిశాల రిటేనింగి వాల్ కుప్పకూలి వందల కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇప్పుడు జూరాల 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు ఇతర గేట్ల రోప్‌లు బలహీనంగా ఉండటం ప్రాజెక్టును ప్రమాదంలోకి నెట్టిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఎ÷-లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

## బిసి రిజర్వేషన్లు పెంచుకునే హక్కు రాష్ట్రాలదే

- **స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి**
- **బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్**



**హైదరాబాద్,జూన్ 26( వెలుతురు):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీ లోపు జరపాలంటూ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లో బీజేపీ కార్యాలయంలో ఎంపీ ఆర్ కృష్ణయ్య విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలు నిర్వహించడం, బీసీ రిజర్వేషన్లు పెంపుపై రాష్ట్ర ప్రభుత్వాలకే హక్కు ఉందని స్పష్టం చేశారు. సందర్భాన్ని బట్టి 50 శాతం పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటి పెంపులో 50 శాతం సీలింగ్‌కు అడ్డు లేదన్నారు. ఆ క్రమంలో రాజ్యాంగపరమైన అవరోధాలు సైతం లేవని తెలిపారు. త్వరగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి.. ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు అన్ని పార్టీలు ఓకే చెప్పాయని గుర్తు చేశారు. ఈ అంశాన్ని కేంద్రంపైకి నెట్టాల్సిన అవసరం అయితే లేదన్నారు. కేంద్రంపై నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. సర్పంచ్‌లతోపాటు.. అన్ని ఎన్నికలకు ఇది అప్లై అవుతాయన్నారు. తెలంగాణ జాగృతి నేత, ఎమ్మెల్సీ కవిత ఇటీవల తనను కలిసి.. కొన్ని సలహాలు అడిగిందన్నారు. ఆ క్రమంలో తాను బీసీల కోసం కొట్లాడుతున్నానని చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అయితే ఈ అంశంపై కొట్లాడాల్సింది కేంద్రంతో కాదని.. రాష్ట్ర ప్రభుత్వంతో అని ఆమెకు తాను వివరించానని చెప్పారు. ప్రజా భరోసా కార్యక్రమంలో ఫీజు రియంబర్స్‌మెంట్ కోసం అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చారన్నారు. ÷ఖజు చెల్లింపు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో క్లాసులు ఎగ్గొట్టి మరీ విద్యార్థులు ఆందోళనకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రెండు, మూడు విడతలుగా బకాయిలు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. సొంత భవనాలు లేని ప్రాంతాల్లో కొత్త భవనాలు నిర్మించాలని ప్రభుత్వానికి సూచించారు. స్టడీ సర్కిల్‌లో విద్యా ప్రమాణాలు సైతం పెంచాలని ప్రభుత్వానికి ఎంపీ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## బెదిరింపు కాల్స్ నేపథ్యంలో ఎంపికి భద్రత పెంపు



**హైదరాబాద్,జూన్ 26( వెలుతురు):** ఇటీల బెదిరింపు కాల్ రావడంతో మెదక్ భాజపా ఎంపీ రఘునందన్‌రావుకు భద్రత పెంచాలని పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవలే రఘునందన్‌రావుకు మావోయిస్టుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన పోలీసు శాఖ మెదక్ ఎంపీకి భద్రత అవసరమని నిర్ధారణకు వచ్చింది. ఇకపై రఘునందన్‌రావు పర్యటనలో ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ముగ్గురు ఎస్పీలకు ఆదేశాలు జారీ అయ్యాయి. రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్‌రావు ఫిర్యాదు చేశారు.

# అంబరాన్ని అంటిన బోనాల సంబరాలు



- **తొలి బోనాన్ని, పట్టు వస్త్రాలను సమర్పించిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ**
- **అబ్బురపరుస్తున్న పోతురాజు విన్యాసాలు**
- **భక్తిశ్రద్ధలతో వేల సంఖ్యలో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పణ**
- **తొలి బోనంతో ఆషాడ బోనాలు ప్రారంభం**
- **ప్రభుత్వ ఏర్పాట్లు బేష్ అంటున్న భక్తులు**
- **అమ్మ వారి దర్శనం ప్రతి ఒక్కరికి కల్పించాలి.**
- **పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచాలి.**
- **భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఇబ్బంది కలగవద్దు**
- **అమ్మవారి ఆశీర్వాదాలు తెలంగాణ పై ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో పైనించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**
- **శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.**

హైదరాబాద్ వెలుతురు జూన్ 26:





శ్రీ శ్రీ శ్రీ జగదాంబ మహంకాళి గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ గోల్కొండ జగదాంబ అమ్మవారి అనుగ్రహం మనపై ఉండాలని, కొన్ని వందల సంవత్సరాల నుండి జంట నగరాల్లో వైభవ వేతంగా బోనాల సాంప్రదాయం కొనసాగుతుందని గోల్కొండ జగదాంబ అమ్మవారు చాలా మహిమగల తల్లి అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ జంట నగరాల్లో నిర్వహించే బోనాల నిర్వహణకు రూ. 20 కోట్ల రూపాయలు ముందుగానే అందజేశారని అన్నారు. జగదాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రభుత్వంపై ఉండాలని అలాగే రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గోల్కొండ బోనాలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత చరిత్ర ఉందని అన్నారు. జంట నగరాల్లో దారులన్నీ గోల్కొండ వైపై ఉన్నాయని ప్రజలు భక్తులు తండోపతండాలుగా వస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అలాగే భక్తులు, ప్రజలకు పోలీసులు అలాగే అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని మంత్రి సూచించారు. రాష్ట్ర నలుమూలల నుండి బోనాల పండుగ ప్రాముఖ్యత పట్ల హైదరాబాద్ మహానగరానికి ప్రజలు, భక్తులు తరలివస్తున్నారని అన్నారు. తెలంగాణ బోనాలు సంస్కృతి,ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతం కంటే మెరుగ్గా అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు అందించిందని సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆషాడ మాసంలో సంప్రదారీతిలో గోల్కొండ జగదాంబ అమ్మవారికి తొలి బోనం సమర్పించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అలాగే ప్రభుత్వం ఈ బోనాల నిర్వహణకు ఎంత ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. అమ్మవారికి సమర్పించే బోనాలలో భక్తులకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండాచూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. నెలరోజుల పాటు బోనాల నిర్వహణ కార్యక్రమం నిర్వహణ సందర్భంగా ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాటు చేయడం జరిగిందని, బోనాలు, ఇతర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. తదుపరి స్పీకర్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు తొలి బోనం ఎత్తుకొని పట్టు వస్త్రాలతో అమ్మవారి ఊరేగింపులో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సందర్భంగా సమర్పించారు. ఈ సభా కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, హైదరాబాద్ సిపి సివి ఆనంద్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు హనుమంతరావు, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి

- **పుస్తకం ప్రచురించి పంచుతాం**
- **కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు**
- **తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
- **పోలవరంలో భద్రాచలం మునుగుతున్న స్పందన ఏదీ**
- **ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు**



**హైదరాబాద్,జూన్ 26(ఆర్ఎన్ఎ):** సీఎం రేవంత్ రెడ్డి అవినీతి చక్రవర్తి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిపై త్వరలోనే పుస్తకం ప్రచురించి రాష్ట్రమంతా పంచుతామన్నారు. గురువారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. గతంలో ఒక నాయకుడి కరప్షన్ పై పుస్తకం వేశారని.. రేవంత్ రెడ్డి.. అవినీతిలో చక్రవర్తి కాబట్టి ఆయన అవినీతిపై పుస్తకంలో సమగ్రంగా వివరిస్తామన్నారు. కేవలం 18 నెలల్లోనే రూ.2 లక్షల కోట్ల అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చి రేవంత్ రెడ్డి కమిషన్లు మెక్కాడని ఆరోపించారు. కొత్తగా ఒక్క పథకం అమలు చేయకుండా, ఒక్క పింఛన్ మంజూరు చేయకుండా, పింఛన్లు పెంచకుండా, మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వకుండా అప్పు తెచ్చిన రూ.2 లక్షల కోట్లు ఏం చేశారని ప్రశ్నించారు. తెచ్చిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గారి పాలనలో క్రమశిక్షణతో లోన్లు రీ పేమెంట్ చేసి ఏ గ్రేడ్ రేటింగ్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఆర్ఈసీ) నుంచి తెచ్చిన లోన్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరైన సమయానికి తిరిగి చెల్లించడం లేదన్నారు. ఇన్ స్టాల్ మెంట్ల పేమెంట్ లో డిఫాల్ట్ స్టేజీకి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని.. అందుకు ఆర్ఈసీ రాసిన లేఖనే సాక్షమని అన్నారు. తాను ఆధారాలు లేకుండా ఒక్క మాట మాట్లాడనని.. పూర్తి ఆధారాలతోనే ఈ విషయాలు బయట పెడుతున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి మాటకు ముందు కేసీఆర్ గారి చేసిన అప్పులు తిరిగి చెల్లించడానికే అప్పులు చేస్తున్నామని చెప్తున్నారని.. ఆయన చెప్పేవన్ని శుద్ధ అబద్దాలని ఆర్ఈసీ లేఖతో తేలిపోయిందన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యంత ఆర్థిక క్రమశిక్షణతో వ్యవహరించారని తెలిపారు. ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కోసం తెచ్చిన అప్పులను క్రమం తప్పకుండా రీ పేమెంట్ చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఈసీకి చెల్లించాల్సిన రూ.1,320 కోట్లను ఈనెల 28వ తేదీలోపు చెల్లించాలని లేఖ రాసిందని.. సమయానికి రీపేమెంట్ చేయకపోతే దివాళాగా పరిగణించాల్సి వస్తుందని కూడా హెచ్చరించిందని అన్నారు. కేసీఆర్ గారి హయాంలో ఎన్ని ప్రాజెక్టులు నిర్మించినా ఏ ఒక్క కాంట్రాక్టర్ కు మొబిలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వలేదని.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ మొబిలైజేషన్ అడ్వాన్స్ ల సంస్కృతి మొదలైందన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం అనే ప్రాజెక్టు కోసం మేఘా ఇంజనీరింగ్ సంస్థకు రూ.600 కోట్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ కు మరో రూ.600 కోట్ల అడ్వాన్స్ ఇచ్చారని తెలిపారు. చెంచా మట్టి కూడా తీయకుండా ఒక్క ప్రాజెక్టుకే రూ.1,200 కోట్ల ముందస్తు చెల్లింపులు చేయడంలో ఆంతర్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. 2024 జూలై 6వ తేదీన ప్రజాభవన్ లో రేవంత్ రెడ్డితో సమావేశమైన తర్వాతే చంద్రబాబు నాయుడు పోలవరం ? బనకచర్ల లింక్ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని అన్నారు. 2016లో పోలవరం నుంచి బనకచర్ల లింక్ అనే ప్రాజెక్టు ప్రస్తావనే లేదన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారంతో కేసీఆర్ పై బురద చల్లాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఒక్క ఎకరం కూడా కొత్త ఆయకట్టు లేదని ఆంధ్రా మేధావులు సైతం చెప్తున్నారని.. మేఘా ఇంజనీరింగ్ సంస్థకు లాభం చేయడానికే ఈ ప్రాజెక్టు చేపట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికి కూడా పోలవరం ? బనకచర్లపై అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టాలని డిమాండ్ చేయడం లేదన్నారు. చంద్రబాబుకు వ్యతిరేకంగా మాట్లాడాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని అన్నారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యానీ తినిపించి గోదావరి నీళ్లను గిఫ్ట్ ప్యాక్ గా ఇచ్చారని అన్నారు. ఆంధ్రా బిర్యానీ ఎట్లా ఉంటుందో గతంలోనే కేసీఆర్ చెప్పారని అన్నారు. పోలవరం ముంపు సమస్యను చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రగతి ఎజెండాలో చేర్చి చివరి నిమిషంలో చర్చను ఎత్తివేసిందని మండిపడ్డారు. భద్రాచల రాముడు పోలవరంలో మునుగుతున్నా తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీలు ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలు వెంటనే తెలంగాణలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. పూణే మెట్రో రైల్ కు కేంద్ర కేబినెట్ లో రూ.3,500 కోట్లు ఇస్తూ నిర్ణయం తీసుకున్నారని.. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఎందుకు నిధులు ఇవ్వలేదని నిలదీశారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ ఎంపీలకు నిధులు తెచ్చే సత్తా లేదని మండిపడ్డారు.

## వైద్యశాఖలో పలు పోస్టుల భర్తీ

**నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం**

**హైదరాబాద్,జూన్ 26( వెలుతురు):** డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టుల భర్తీకి వైద్యారోగ్యశాఖ పచ్చజెండా ఊపింది. ఈ మేరకు రెండు నోటిఫికేషన్‌లను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. స్పీచ్ పాథాలజిస్టు పోస్టులకు జులై 12 నుంచి 26 వరకు, డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు జులై 14 నుంచి 25 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. మరింత సమాచారం కోసం బోర్డ్ వెబ్ సైట్‌లో చూడొచ్చని తెలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే వైద్య ఆరోగ్య శాఖ లో 8వేలకు పైగా పోస్టులను భర్తీ చేసినట్టు వైద్య ఆరోగ్య శాఖ ప్రకటించింది. ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ వంటి మరో 6వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది. త్వరలోనే మెడికల్ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనున్నట్టు తెలిపింది.

వెలుతురు ఎడిటోరియల్
https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్టు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్తే చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్దత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల పక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల పక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

# ఎమర్జెన్సీ చీకటి రోజులు, ఎప్పటికీ ఒక హెచ్చరిక

*యాభై సంవత్సరాల కిందట, **1975** జూన్ **25**న అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నియంతృత్వ ధోరణితో జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సందర్భం దేశ ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత చీకటి రోజు. అది మన దేశ రాజ్యాంగ వ్యవస్థపై మాయని మచ్చగా మిగిలిపోయింది. తర్వాతి **21** నెలల్లో ప్రజాస్వామ్యం, ప్రభుత్వం, రాజ్యాంగ వారసత్వాల పట్ల భారత పౌరుల దృక్పథం పూర్తిగా మారిపోయింది. అధికార దాహంతో అప్పటి ప్రభుత్వం తీసుకున్న స్వార్థపూరిత నిర్ణయం అపహాస్యానికి గురైన ప్రజాస్వామ్య పరిస్థితికి పరాకాష్ట.*

1971 లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల అక్రమాలకు సంబంధించిన కేసులో ఇందిరాగాంధీని దోషిగా నిర్ధారించిన అలహాబాద్ హైకోర్టు.. ఆమెను ప్రధాని పదవికి అనర్హురాలిగా ప్రకటిస్తూ సంచలనాత్మక తీర్పును వెలువరించింది. రాజీనామా చేయాలని పెరుగుతున్న ఒత్తిడి నేపథ్యంలో 1975 జూన్ 25న ఆమె యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసే నిర్ణయాన్ని ప్రకటించారు. కేంద్ర మంత్రివర్గం అనుమతి లేకుండానే, అధికారిక లెటర్‌హెడ్‌కు బదులుగా సాధారణ కాగితంపై జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించాలనే సిఫార్సుతో నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌కు లేఖ రాశారు. "అంతర్గత కల్లోలం" కారణంగా చూపుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 352ని వెంటనే అమలు చేయాలని సిఫార్సు చేశారు. ఆమె మంత్రివర్గ అనుమతి లేకుండా తీసుకున్న ఈ నిర్ణయం మహోన్నత రాజ్యాంగ ఆధారిత పాలనా యంత్రాంగానికి ఆశనిపాతం అయింది. మరుసటి రోజు అంటే 1975 జూన్ 26న ఉదయం 6 గంటలకు నిర్వహించిన సమావేశంలో ఈ దారుణ నిర్ణయాన్ని ఆమె కేంద్ర మంత్రివర్గానికి తెలియజేశారు.

ఈ చర్య ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి పూర్తి నియంతృత్వానికి నాంది పలికింది. పౌరులకు కల్పించిన రాజ్యాంగ స్వేచ్ఛ రాత్రికి రాత్రే అదృశ్యమైంది. ఆర్టికల్ 19 ద్వారా పౌరులు పొందిన వాక్ స్వాతంత్ర్యం, సంఘం, ఉద్యమ స్వేచ్ఛలు కేవలం కలం పోటు కారణంగా నిలిచిపోయాయి. ఆర్టికల్ 21 కింద లభించిన జీవన భద్రత, వ్యక్తిగత స్వేచ్ఛను కూడా పౌరులు కోల్పోయారు. అన్నింటికంటే దారుణంగా.. బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగానికి "హృదయం, ఆత్మ"గా పేర్కొన్న ఆర్టికల్ 32 ద్వారా పౌరులకు లభించిన... న్యాయస్థానాలను ఆశ్రయించే హక్కును కూడా వారు కోల్పోయారు. అత్యవసర పరిస్థితిని ప్రారంభంలోనే ఎదిరించిన బాధితులను, ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం చేసిన ప్రతిపక్ష నాయకులను అంతర్గత భద్రత నిర్వహణ చట్టం (ఎమ్ఐఎస్ఏ), డిఫెన్స్ ఆఫ్ ఇండియా (డీఐఆర్) చట్టాల ప్రయోగంతో అన్యాయంగా జైలుకు పంపించారు. ఆ తరువాత, భారత ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత చీకటి.. అణచివేతల పర్వం ఫలితాలను భారత పౌరులంతా మౌనంగా భరించాల్సి వచ్చింది.

ఆ సమయంలో దేశంలోని కార్యనిర్వాహక, శాసన, న్యాయ వ్యవస్థలపై దాడి జరిగింది. అత్యవసర పరిస్థితి సమయంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం అమలు చేసిన నియంతృత్వ చర్యలు దేశంలోని నాటి తరాన్ని జ్ఞాపకాల రూపంలో వెంటాడుతూనే ఉన్నాయి. 92 ఏళ్ల మా తాతగారు తన దినచర్యలో భాగంగా ఆవుల పెంపకం పనిలో నిమగ్నమై ఉండగా ఒకసారి అనుకోకుండా వేలు నలిగిపోయింది. చికిత్స కోసం ఆయనను బికనీర్‌లోని పీబీఎమ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో చేరిన సమయంలో ఆయన ఓ సన్నివేశాన్ని గమనించారు. సంజయ్ గాంధీ హాయాంలో విస్తృతంగా ప్రచారం చేసిన జనాభా నియంత్రణ విధానాల్లో భాగంగా స్టెరిలైజేషన్ లక్ష్యాన్ని సాధించే ఒత్తిడిలో ఉన్న వైద్యుడిని ఆయన గమనించారు. ఆ వైద్యుడు బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాలనే దుష్ట ఆలోచనలో ఉండటాన్ని ఆయన తెలుసుకున్నారు. ఈ చర్యలోని అమానవీయత, బలవంతపు స్వభావాన్ని గ్రహించిన మా తాతగారు వెంటనే ఆసుపత్రి నుంచి పారిపోయారు. తన గాయానికి చికిత్స చేయించుకోకుండా అలాగే వదిలేయాలని నిర్ణయించుకున్నారు. ఆరోగ్య సంరక్షణ సేవల కోసం తప్పనిసరి అయిన ఆసుపత్రి కూడా బాధాకరమైన అనుభవాలకు కేంద్రంగా మారింది. అతను తృటిలో తప్పించుకోవడం ఆయనను కాపాడింది. అయితే ఆ గాయం మొత్తం సమాజంపైనే చెరగని మచ్చను మిగిల్చింది. దురదృష్టవశాత్తూ 1975–77 కాలంలో దాదాపుగా కోటి మందికి పైగా ప్రజలకు బలవంతంగా పిల్లలు పుట్టకుండా ఆపరేషన్లు చేశారు. ఇది భారత ప్రజాస్వామ్య చరిత్రలోని చీకటి అధ్యాయాల్లో ఒకటిగా నిలిచింది.

ఈ కాలంలో కేవలం ఒక కుటుంబ ప్రయోజనాలను కాపాడుకోవడానికి మొత్తం పరిపాలనా యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం స్పష్టంగా కనిపించింది. 1976 మార్చి 24న బికనీర్‌లో యువజనుల ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించడానికి సంజయ్ గాంధీ నిర్వహించిన పర్యటన అధికార దుర్వినియోగానికి ఒక స్పష్టమైన ఉదాహరణ. రాజ్యాంగపరమైన పదవిలో లేనప్పటికీ, అధికారిక అతిథి కాకపోయినా ఆయన పర్యటన కోసం ప్రభుత్వ వనరులను పూర్తి స్థాయిలో వినియోగించారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలు, ప్రజా ధనం దుర్వినియోగం పట్ల తీవ్రమైన ఆందోళనలు మొదలయ్యాయి. ఆ సమయంలో తపాలా– టెలిగ్రాఫ్ విభాగంలో టెలిఫోన్ ఆపరేటర్‌గా ఉన్న నన్ను.. ఆ ర్యాలీ వేదిక కింద తాత్కాలిక టెలిఫోన్ కనెక్షన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించడం నాకు చాలా విడ్డూరంగా అనిపించింది. అది సాధారణంగా అధికారిక సందర్శనల సమయంలో ప్రధానమంత్రి కోసం మాత్రమే చేసే ఏర్పాటు. ఈ చర్య సంజయ్ గాంధీ అనుచిత ప్రభావాన్ని మాత్రమే కాకుండా రాజ్యాంగ నిబంధనలను పక్కనబెట్టి వ్యక్తిగత, రాజకీయ అవసరాలను తీర్చడం కోసం అధికార యంత్రాంగాన్ని బలవంతంగా వినియోగించుకున్న విధానాన్నీ స్పష్టం చేసింది.

సామాన్య పౌరుల ప్రాథమిక హక్కులను హరించిన ఆ సమయంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ నిర్వహించిన ఇటువంటి ఆడంబర ప్రదర్శనలు రాజ్యాంగ ఔచిత్యం పట్ల వారి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. ఇటువంటి సంఘటనలు దేశంలో అత్యంత అల్లకల్లోలంగా ఉన్న ప్రజాస్వామ్య సంక్షోభానికి కారకులైన వారి నైతిక క్షీణతను, నిరంకుశ దురహంకారాన్ని ప్రతిబింబించాయి.

అత్యవసర పరిస్థితి సమయంలో చేసిన రాజ్యాంగ సవరణల తిరోగమన స్వభావం ప్రజాస్వామ్య స్ఫూర్తిని తీవ్రంగా దెబ్బతీసింది. దేశంలోని ప్రధాన విభాగాల మధ్య అసమతుల్యతను సృష్టించింది. 38వ రాజ్యాంగ సవరణ కోర్టుల అధికార పరిధి నుంచి అత్యవసర ప్రకటనలను మినహాయించింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేసే అధికారాన్ని పెంచింది. ఆ తర్వాత 1975 ఆగస్టు 10న అమలులోకి వచ్చిన 39వ రాజ్యాంగ సవరణ.. ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్ వంటి ఉన్నత రాజ్యాంగ పదవులకు సంబంధించిన ఎన్నికల వివాదాల్లో న్యాయస్థానాలు తీర్పు ఇవ్వకుండా నిరోధించింది. అలహాబాద్ హైకోర్టు ప్రతికూల తీర్పు తర్వాత ప్రధానమంత్రి ఇందిరాగాంధీని న్యాయపరమైన జవాబుదారీతనం నుంచి కాపాడటమే ధ్యేయంగా చేసిన కుటిల ప్రయత్నం ఇది. ఇలాంటి చర్యలతో న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం క్రమంగా క్షీణించింది. అపఖ్యాతి పాలైన ఏడీఎమ్ జబల్పూర్ వర్సెస్ శివకాంత్ శుక్లా కేసు దీనికి అత్యంత స్పష్టమైన ఉదాహరణల్లో ఒకటి. ఇక్కడ అత్యవసర పరిస్థితి సమయంలో ప్రాథమిక హక్కుల నిలిపివేతను సుప్రీంకోర్టు సమర్థించింది. కానీ వ్యక్తిగత స్వేచ్ఛ ప్రాధాన్యాన్ని జస్టిస్ హెచ్ ఆర్ ఖన్నా ధైర్యంగా సమర్థించారు. ఆ తరువాత అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయినప్పటికీ భారత ప్రధాన న్యాయమూర్తి నియామకంలో ఆయన స్థానంలో వేరొకరిని నియమించడం.. న్యాయ వ్యవస్థ సమగ్రతపై జరిగిన ప్రత్యక్ష దాడిగా చెప్పవచ్చు.

నిరంకుశ నియంత్రణను మరింత బలోపేతం చేస్తూ 42వ రాజ్యాంగ సవరణనూ ఆమోదించారు. దీని ద్వారా లోక్‌సభ పదవీకాలాన్ని అయిదు నుంచి ఆరు సంవత్సరాలకు పొడిగించారు. తద్వారా ప్రజాస్వామ్య ఆదేశాన్ని నీరుగార్చారు అలాగే ఎన్నికల చట్టబద్ధత లేకుండా శాసనపరమైన అధికారాన్ని పొడిగించారు. ఇది సోషలిస్ట్, లౌకిక, సమగ్రత అనే మూడు కొత్త పదాలను జోడించడం ద్వారా పీఠికలో గణనీయమైన మార్పులు చేశారు. ఈ అత్యవసర పరిస్థితిలో పార్లమెంటులో చర్చ, పరిశీలన, సవరణ అనే సాధారణ శాసన ప్రక్రియ ప్రమేయం లేకుండా ప్రభుత్వం 48 ఆర్డినెన్స్‌లను జారీ చేసింది. అత్యవసర స్థితి తర్వాత ఏర్పాటు చేసిన షా కమిషన్.. ఎమర్జెన్సీ అమలులో ఉన్న చీకటి రోజుల్లో సామూహిక నిర్బంధాలు, పేదలకు తప్పనిసరి స్టెరిలైజేషన్, సాధారణ సంస్థాగత అధికార దుర్వినియోగం గురించిన భయంకరమైన వాస్తవాలను వెల్లడించింది.

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికా రంగాన్నీ ఈ నియంతృత్వ పాలనలో క్రమంగా అణచివేశారు. ప్రతిపక్ష నాయకులకు అనుకూలంగా వార్తలు రాసిన జర్నలిస్టులను అరెస్టు చేశారు. మహాత్మాగాంధీ స్వయంగా స్థాపించిన ప్రతిష్టాత్మక నవజీవన్ ప్రెస్‌కు చెందిన ప్రెస్‌లనూ జప్తు చేయడం స్వాతంత్ర్యోద్యమ వారసత్వంపై జరిగిన ప్రతీకాత్మక దాడిగా చెప్పవచ్చు. ఈ హేయమైన చర్యల్లో భాగంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా, హిందూస్తాన్ సమాచార్, సమాచార్ భారతి అనే నాలుగు పెద్ద వార్తా సంస్థలను బలవంతంగా సమాచార్ అనే ఒకే సంస్థలో విలీనం చేశారు.

అత్యవసర పరిస్థితి విధించి యాభై సంవత్సరాలు పూర్తయిన తరువాత.. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి బయటపడింది. ఒక వైపు అది 'సంవిధాన్ బచావో యాత్ర' పేరుతో తప్పుడు సమాచార ప్రచారాన్ని వ్యాప్తి చేస్తోంది, మరోవైపు వారి పూర్వీకులు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన వైనాన్ని విస్మరిస్తూ ఆ విషయంలో మౌనం వహిస్తోంది. శ్రీ రాజీవ్ గాంధీ 1985 జూలై 23న లోక్‌సభలో ఈ భయంకరమైన సంఘటన గురించి చాలా గర్వంగా మాట్లాడుతూ, "అత్యవసర పరిస్థితి విధింపులో ఎలాంటి తప్పు జరగలేదు" అని వ్యాఖ్యానించారు. నియంతృత్వ చర్యలకు గర్వపడే ఈ కాంగ్రెస్ పార్టీకి కుటుంబం, అధికారం మాత్రమే అత్యంత ప్రాధాన్యాలని స్పష్టమవుతోంది.

మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎమర్జెన్సీ విధించిన సమయానికి 25 ఏళ్ల వయసులో ఉన్నారు. ఈ నిరంకుశ పాలనను ఆయన ప్రత్యేకమైన రీతిలో ధైర్యంగా వ్యతిరేకించారు. తనను ఎవరూ గుర్తించకుండా ఉండటం కోసం ఆయన పలు గుర్తింపులతో మారువేషంలో తిరుగుతూ రహస్య సమావేశాలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులకు వ్యతిరేకంగా రాసిన సాహిత్యం, రచనల ప్రచురణకు ఎంతగానో కృషి చేశారు. ఆర్ఎస్ఎస్ అజ్ఞాతంలోకి వెళ్ళవలసి వచ్చిన సమయంలోనూ, కొత్తగా ఏర్పడిన గుజరాత్ లోక్ సంఘర్ష్ సమితి ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలన పట్ల వ్యతిరేకతను కొనసాగించడం కోసం మోదీ జీ అవిశ్రాంతంగా పనిచేశారు.

గత కాలపు గాయాలను ధ్రువీకరిస్తూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2024 జూలై 11న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ ద్వారా జూన్ 25ని 'సంవిధాన్ హత్యా దివస్'గా ప్రకటించింది. అత్యవసర పరిస్థితిలో రాజ్యాంగ ఆదర్శాలకు జరిగిన ద్రోహాన్ని ఇది గుర్తు చేస్తుంది. పౌరులు అప్రమత్తతో ప్రజాస్వామ్యానికి సంరక్షకులుగా ఉండాలని ఇది పిలుపునిస్తుంది. చరిత్రలోని ఆ చీకటి అధ్యాయాల నుంచి పాఠం నేర్చుకోవడం ద్వారా మనం కష్టపడి సంపాదించుకున్న స్వేచ్ఛల విలువను, మూల్యాన్ని ఇది బలోపేతం చేస్తుంది.

అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన తరుణంలో, ప్రజాస్వామ్యం నిరంతర అప్రమత్తతను కోరుతుందనే వాస్తవాన్ని ఇది నిరంతరం మనకు గుర్తు చేస్తుంది. మన రాజ్యాంగం తరతరాలుగా త్యాగాలు, జ్ఞానం, ఆశలు, ఆకాంక్షలను కలిగి ఉంది. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత్ 2047 నాటికి వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో.. శక్తిమంతమైన, అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య భారత దేశాన్ని నిర్మించాలనే మహా సంకల్పం నుంచి శక్తిని పొందుతూ, దాని పవిత్రతను కాపాడుకునేందుకు మన నిబద్ధతను మనం పునరుద్ఘాటించాలి.



- అర్జున్ రామ్ మేఘ్‌వాల్,

# కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

- అమలు చేయడం ఎలా అన్నదే ప్రధాన సమస్య
- పార్టీపరంగా, ప్రభుత్వ పరంగా చర్చలు

హైదరాబాద్,జూన్26( వెలుతురు):

స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం




తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చునేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే. పార్టీ కూడా దీనిపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

## ఆషాఢ మాస బోనాల సందర్భంగా ప్రతి ఒక్కరీ ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లు విరియాలి.

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 26:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఆషాఢ మాస బోనాల ప్రారంభ సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ లోని దుర్గమాతను సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బోనాలను ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నెలరోజుల పాటు పండగ వాతావరణం ఉంటుందని అన్నారు.ఆ తల్లి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని రాష్ట్రం అన్నిరంగాల్లో మెరుగైన వృద్ధి సాధించాలని కోరుకున్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలన్నింటినీ విడుదల చేయండి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 26:**
గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నిటిని విడుదల చేయాలని కోరుతూ గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా విజ్ఞప్తి చేసినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోర్సు పూర్తయిన విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాల కోసం కళాశాలలకు వెళితే పూర్తి ఫీజులు చెల్లిస్తేనే ఒరిజినల్ ధృవపత్రాలు ఇస్తామని కాలేజీ యాజమాన్యాలు చెబుతున్నాయన్నారు.రెండు వేల కోట్లకు టోకెన్లు ఇచ్చి మరీ నిధులు విడుదల చేయకపోవడం సరికాదన్నారు. బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాన్ని చెల్లించి విద్యార్థులను ఆదుకోవాలని లింగంగౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు

## తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (TNGOs) సెంట్రల్ యూనియన్ - రాష్ట్ర కార్యవర్గ సమావేశం

- పీఆర్సీ (PRC) అమలుపై సమీక్ష మరియు పెండింగ్ డిమాండ్లపై చర్చ
- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు కోసం పోరాట కార్యాచరణ
- కేంద్ర సంఘంలో ఖాళీగా ఉన్న పదవుల భర్తీ






**హైదరాబాద్ వెలుతురు జూన్ 26:**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (TNGOs) సెంట్రల్ యూనియన్ - రాష్ట్ర కార్యవర్గ సమావేశం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ (TNGOs) సెంట్రల్ యూనియన్, రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం 26-06-2025 ఉదయం 10:30 గంటలకు, TNGOs భవన్, నాంపల్లి, హైదరాబాద్‌లో, యూనియన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీ మారం జగదీష్వర్ శ్రీ ముజీబ్ హుస్సేనీ గారి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ముఖ్యంగా చర్చించనున్న అంశాలు: పీఆర్సీ (PRC) అమలుపై సమీక్ష మరియు పెండింగ్ డిమాండ్లపై చర్చ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు కోసం పోరాట కార్యాచరణ కేంద్ర సంఘంలో ఖాళీగా ఉన్న పదవుల భర్తీ సభ్యత్వ సంస్థాగత ఆర్థిక బాధ్యతలు (సభ్యుల నుండి ఆర్థిక వసూలు) రాష్ట్రంలోని అన్ని జిల్లా శాఖలు మరియు యూనిట్లలో ఉన్న TNGOs భవనాలు, ఆస్తులపై డాక్యుమెంటేషన్ వంటి విషయాలు చర్చించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాష్ గారు పాల్గొని, ఉద్యోగుల సమస్యలపై మాట్లాడారు. పీఆర్సీ అమలులో జాప్యం, సీపీఎస్ సమస్య, ఖాళీల భర్తీ లాంటి కీలక అంశాల్లో ప్రభుత్వం తక్షణ స్పందన చూపించాలని డిమాండ్ చేశారు. ఇంకా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టు మంజూరుపై ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. అలాగే హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు డైట్ మెనూ సమీక్ష అవసరమని, ఆ విషయంలో సంబంధిత శాఖ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉద్యోగుల హక్కుల కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలని తెలిపారు.తదుపరి నూతనంగా రాష్ట్ర కోశాధికారిగా కోఆప్షన్ పద్ధతిలో ఎన్నికైన శ్రీ ముత్యాల సత్యనారాయణ గారిని ఘనంగా సన్మానించారు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు, ఈ కార్యక్రమలో జిల్లా కార్యదర్శి భారత్ పాల్గొన్నారు

## వయోజన టీకాలు రోగనిరోధక ప్రతిస్పందనను బలోపేతం

- పిల్లలకు మాత్రమే కాదు పెద్దలకు కూడా టీకాలు ముఖ్యమే
- ప్రతిమ గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. హారని రావు




**వెలుతురు, హైదరాబాద్ జూన్ 26 :** వయసు పెరిగే కొద్దీ రోగనిరోధక వ్యవస్థ బలహీనపడుతుందని, వయోజన టీకాలు (వ్యాక్సిన్) తీసు కుంటే మన శరీరాలు ఇన్ఫెక్షన్లతో మరింత సమర్థవంతంగా పోరాడ టానికి సహాయపడతాయని ప్రతి మ గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డా. హారనిరావు తెలిపారు. కాచి గూడ, ప్రతిమ ఆసుపత్రిలో గురు వారం "పెద్దలకు టీకాల ప్రాము ఖ్యత" అనే అంశంపై సదస్సు జరి గింది. డా. హారని రావు ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సును ప్రారం భించగా, ప్రముఖ వైద్యులు, డయా బెటాలజిస్ట్, లిపిడాలజిస్ట్, ప్రతిమ ఆసుపత్రి డిపార్ట్మెంట్ అఫ్ అకా డెమిక్స్, మెడికల్ సర్వీసెస్ హెచ్ఓ డి డా. జి. హరిచరణ్ వయోజన టీ కాల ప్రాముఖ్యత పై ప్రత్యేక ఉప న్యాసం చేస్తూ బాల్య టీకాను మొ దటి ప్రాధాన్యతగా పరిగణిస్తు న్నాము కానీ వయోజన రోగనిరో ధకతపై దృష్టి పెట్టటడం లేదని పే ర్కొన్నారు. భారతదేశంలో వయో జన రోగనిరోధకత ఆరోగ్య సంరక్షణ సేవలలో అత్యంత నిర్లక్ష్యం చేయ బడుతుందని ఆవేదన వ్యక్తం చేశా రు. మలేరియా, క్షయవ్యాధి వంటి వ్యాధులు తిరిగి రావడం వల్ల ప్రస్తు తం ఉన్న దుర్బలమైన ఆరోగ్య సం రక్షణ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని అలాగే వయోజన జనాభా లో అంటు వ్యాధులు వచ్చే అవకా శాలు రోజురోజుకు పెరుగుతున్నా యని తెలిపారు. నివారించగల వ్యాధులను తగ్గించడానికి వయో జన టీకాలు అవసరం అని, పెద్దల కు టీకాలు మన శరీరాలు ఇన్ఫెక్ష న్లతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి సహాయపడతా యని, టీకాలు వేయడం వల్ల ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియా, షింగిల్స్, హెపటైటిస్ మరియు టెటనస్ వంటి తీవ్రమైన అనా రోగ్యాలు సంక్రమించే ప్రమాదం తగ్గుతుందని అన్నారు. వయోజన టీకాలు రోగనిరోధకత అనారోగ్యా న్ని నివారించడమే కాకుండా అవుట్ పేషెంట్ సందర్శనలను, ఆసుప త్రిలో చేరడం తగించవచ్చునని అ లాగే వైద్య ఖర్చులను ఆదా చేయ వచ్చునని చెప్పారు. ఈ సదస్సులో హైదరాబాద్ నగరానికి చెందిన ప్ర ముఖ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్ లనుండి వైద్యులు, నర్సులు పా ల్గొన్నారు.

## మరోమూడేళ్లు సిఎం రేవంత్ రెడ్డే

### ఆ తరవాత ఛాన్స్ కోసం నేను ప్రయత్నిస్తా

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్26( వెలుతురు):**



మరోమూడేళ్లు రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ సీఎం పదవిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఐదేళ్లు మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదేళ్ల తర్వాత సీఎం కావడానికి తాను ప్రయత్నం చేస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి సీఎంగా దిగిపోయాక తాను ముఖ్యమంత్రిని కావడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఆ క్రమంలో తన అప్లికేషన్ ప్రజల దగ్గర పెడుతానని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కవిత ప్రతి విషయాన్ని రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. కవిత బీఆర్ఎస్‌లో ఉంటే ఏంటి.. బయటకు వస్తే ఏంటని ప్రశ్నించారు. ఆమె మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. తండ్రి వారసత్వం కొడుకుకే ఉంటుందని.. ఒకవేళ కొడుకు లేకపోతే కూతురికి వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము స్పందించే అంతటి లీడర్ కవిత కాదనే తమ అభిప్రాయమని జగ్గారెడ్డి అన్నారు. కవిత పెద్ద పెద్ద మాటలు ఎందుకు మాట్లాడుతుందో అర్థం కావడం లేదని చెప్పారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి సమానమైన ప్రాధాన్యం ఉన్న నేతలని చెప్పుకొచ్చారు. రాజకీయంగా ఒకరిని మరొకరు విమర్శించుకుంటే అర్థముందని అన్నారు. కవిత ఎందుకు అనవసరంగా తమ గురించి మాట్లాడుతోందని ప్రశ్నించారు. హాయిగా బతుకమ్మ ఆడుకోకుండా కవితకి ఎందుకు ఈ పంచాయితీ అని నిలదీశారు. లిక్కర్ స్కాంలో పైసలు పెట్టడానికి కవితకి ఇన్ని వందల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని జగ్గారెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోల మృతి

**రాయ్‌పూర్,జూన్ 26( వెలుతురు):** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మావోయి స్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల మాడ్ డివిజన్ సీనియర్ కేడర్ అబూజ్‌మడ్ అడవుల్లో ఉన్నారన్న సమాచారంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) నారాయణపుర్, కొండగావ్ ఎస్టీఎఫ్(స్టేట్ టాస్క్ ఫోర్స్) సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టాయి. బుధవారం సాయంత్రం నుంచి జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒక ఇన్సాస్ రైఫిల్, ఆయుధంతో పాటు వైద్య పరికరాలు, ఇతర సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.


## అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లు మార్పు

- ఇందిర క్యాంటీన్లుగా మారుస్తూ నిర్ణయం

**హైదరాబాద్,జూన్ 26( వెలుతురు):**
అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిర క్యాంటీన్లుగా మార్చాలని జిహెచ్ఎంసి నిర్ణయించింది. హైదరాబాద్ నగరంలో కేవలం రూ.5 కే భోజనం పెడుతూ పేదల కడుపు నింపుతున్న అన్నపూర్ణ భోజన కేంద్రాల పేరు మార్చేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. అన్నపూర్ణ కేంద్రాలకు ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.భోజన కేంద్రాలలో ఇప్పటి వరకు మధ్యాహ్న భోజనం మాత్రమే పెడుతున్నారు. ఇక నుంచి ఇందిరా క్యాంటీన్లలో 5 రూపాయల భోజనంతో పాటు బ్రేక్ ఫాస్ట్ (టిఫిన్) అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే విధంగా భోజన కేంద్రాలకు పర్మనెంట్ ప్లేస్, నిర్మాణాల పునరుద్ధరణ కు కమిటీ ఆమోదం తెలిపింది. ఇక నగరంలో ఉన్న టాయిలెట్లను పే అండ్ యూజ్ పద్ధతిలో నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. అలాగే హైదరాబాద్ ను బెగ్గర్ ఫ్రీ సిటీగా మార్చేందుకు జీహెచ్ఎంసీ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. సిటీలోని జంక్షన్స్ దగ్గ ఉన్న బెగ్గర్స్ ను గుర్తించి షెల్టర్ హోమ్స్ కు తరలిస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. యాచకుల నుంచి వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్నారు . నగరంలో పబ్లిక్ ను యాచకులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. పౌరసంఘం అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) విభాగం గత రెండు మూడు రోజులుగా ఈ ఆపరేషన్‌ను ముమ్మరం చేసింది. ప్రధాన జంక్షన్లు, దేవాలయాలు, మసీదులు, జన సమూహ ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, వైద్య పరీక్షలు చేసి జిహెచ్ఎంసి షెల్టర్ హోమ్‌లకు తరలిస్తున్నారు. గత వారం రోజుల్లో 221 మంది బెగ్గర్స్ ను గుర్తించారు జీహెచ్ఎంసీ అధికారులు.. వీరిలో 173 మంది పురుషులు, 37 మంది మహిళలు, 11 మంది పిల్లలు ఉన్నారు. 19 మందిని షెల్టర్ హోమ్స్ కు తరలించారు. మిగతా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. బషీర్ బాగ్, సెక్రెటిరియట్, నాంపల్లి, బేగంబజార్ తో పాటు ఇతర జంక్షన్స్ లో ఉన్న బెగ్గర్స్ ను తిరలించారు అధికారులు. బెగ్గర్స్ తో పాటు ఫుట్ పాత్ పై ఉండేవారిని తరలించే పక్రియ రెగ్యులర్ గా కొనసాగుతుందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ చెప్పారు. ఈ స్పెషల్ డ్రైవ్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బక్రీద్‌లో ఎన్ని గోవులను రక్షించారు

- డిజిపికి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ



**హైదరాబాద్,జూన్ 26(వెలుతురు):** బక్రీద్ సందర్భంగా పోలీసులు ఎన్ని ఆవులను రక్షించారని డీజీపీకి బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ లేఖ రాశారు. అందులో కీలక అంశాలను ప్రస్తావించారు. జంతువుల రవాణా, వధకు ఎన్ని పశువైద్య ధృవీకరణ పత్రాలు జారీ చేశారు? రాష్ట్రవ్యాప్తంగా అక్రమ గోవధను ఆపడానికి ఎలాంటి దీర్ఘకాలిక చర్యలు అమలు చేయబడుతున్నాయి? అని అడిగారు. 'పెద్ద ఎత్తున అక్రమ గోవధ అనేది శాంతిభద్రతల సమస్య మాత్రమే కాదు. ఇది మన సమాజం యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక నిర్మాణంపై ప్రత్యక్ష దాడి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో గోవులను రక్షించడానికి , గో రక్ష కమిటీలను స్థాపించడానికి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ దార్శనికతను గౌరవించాలని, సంవత్సరంలో 365 రోజులు గో సంరక్షణ చట్టాలను అమలు చేయడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని నేను మీ శాఖను కోరుతున్నాను.' అని డీజీపీకి రాసిన లేఖలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రస్తావించారు. వివాదాస్పద వ్యాఖ్యలతో తరుచూ వార్తల్లో నిలిచే గోషా మహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఇటీవల ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తెలంగాణలో కొత్త గోశాలల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వేల సంఖ్యలో ఆవులు, దూడలు, ఎద్దులను కబేళాల్లో అక్రమంగా చంపుతున్నారని ఆరోపించిన రాజాసింగ్.. దీనిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

### అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం



**న్యూఢిల్లీ,జూన్ 26( వెలుతురు):** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ-11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టిస్తున్నారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్తున్న తొలి భారతీయుడు కూడా ఇతనే.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)లోకి అడుగుపెట్టి శుభాన్షు శుక్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా ఆయన ఘటన సాధించారు. ఆక్సియం-4 ఐఎస్ఎస్‌తో డాక్ అయింది. దాదాపు నెల రోజుల ఆలస్యం, అనేక వాయిదాల తర్వాత జూన్ 25న స్పేస్ఎక్స్ డ్రాగన్ ÷÷-లట్ ఆక్సియం-4 విజయవంతంగా అంతరిక్షంలోకి బయలుదేరింది. ఇలా ఐఎస్ఎస్ చేరుకున్న మొదటి భారతీయుడి రికార్డు కూడా శు భాన్షు శుక్లా ఖాతాలో చేరింది. 28 గంటలు ప్రయాణించిన డ్రాగన్ అంతరిక్ష నౌక ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్(ఐఎస్-ఎస్)ను చేరుకుంది. భూమికి 418 కిలోమీటర్ల ఎత్తులో ఎగురుతూ, గంటకు 17,000 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఐఎస్ఎస్ ని చేరుకోవడానికి అంతరిక్ష నౌక అనేక విన్యాసాలు చేయాల్సి వచ్చింది. ఆక్సియం-4 బృందం ఐఎస్-ఎస్‌లో దాదాపు 14 రోజులు ఉంటారు. అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి పనిచేస్తారు. 60 కంటే ఎక్కువ సైన్స్ ఎక్సపరిమెంట్స్ నిర్వహిస్తారు. క్యాన్సర్ పరిశోధన, డీఎన్ఏ రిపేర్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయి. భారత్ నుంచి శుభాన్షుతో పాటు పోలాండ్‌కు చెందిన స్లావోజ్ ఉజ్నాన్స్కి-విస్నియెవ్స్కీ, హంగేరీకి చెందిన టిబోర్ కాపు అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్ ఈ వ్యోమనౌక ద్వారా ఐఎస్-ఎస్ చేరుకున్నారు. మిషన్ పైలట్ అయిన శుక్లా, అంతరిక్షంలోక వెళ్లిన రెండో భారతీయుడిగా హిస్టరీ క్రియేట్ చేశారు. అంతకుముందు 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లారు. దాదాపుగా 4 దశాబ్దాల తర్వాత మరో భారతీయులు స్పేస్‌లోకి ప్రవేశించారు.

https://epaper.velthuru.com

నల్గొండ వెలుతురు

## మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి.






**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 26**

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జూనియర్ కళాశాలలో సదస్సు అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ.మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో, రామన్నపేట జూనియర్ కాలేజీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్నారు. రామన్నపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి మజీద్,సీఐ వెంకటేశ్వర్లు, ప్యానల్ లాయర్ మామిడి వెంకట్ రెడ్డి, మాట్లాడు తూ సమాజంలో విస్తృతంగా గంజాయి మాదకద్రవ్యాలు సేవించడం అక్రమ రవాణా చేయడం జరుగుతుందని, అక్రమ రవాణా ను అరికట్టడం ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని, వారు అన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాది జినుకల ప్రభాకర్, బర్ల డేవిడ్, మొగులయ్య, జగతయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి,ఎక్సైజ్ ఎస్సైశివ కృష్ణ, ఎస్సై మల్లయ్య. కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది బాలగోని సాయి , తదితరులు పాల్గొన్నారు.

## నీల స్వామి యాదవ్ దశదినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 26**

మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన నీల స్వామి యాదవ్ యాదవ సంఘం అధ్యక్షులు మరణించడం జరిగింది. వారి యొక్క దశదినకర్మ కార్యక్రమమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి ఆమీర్, జిల్లా నాయకులు ఎస్.కె చాంద్, యువజన విభాగం మండల అధ్యక్షులు బత్తుల వెంకన్న, ఉప సర్పంచ్ బత్తిని మహేష్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు ముక్కామల సత్తయ్య, మారోజు అనంత చారి, పులిపలుపుల వీరస్వామి, ఆవుల శ్రీధర్, ఆవుల లక్ష్మీనారాయణ, కొమ్ము మచ్చ గిరి, పావురాల నరసింహ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రైతులను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా రేవంత్ రెడ్డి.

- నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 26**

రైతులను మోసం చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా, రేవంత్ రెడ్డి అని, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు, గురువారం నాడు రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామ మహిళలతో, ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోయామని, తులం బంగారం ఊసే లేదని వారు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తితో తమ గోడును వెళ్లబోసుకున్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ సర్కార్ రైతు సంబరాల పేరిట హడావుడి చేస్తోందని, చిరుమర్తి ఫైర్ అయ్యారు, రైతుల్ని నిండా ముంచి నమ్మిచ్చి మోసం చేసినందుకు సంబరాలు చేసుకోవాల అని, కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. రైతును రాజును చేయాలన్న ఉద్దేశ్యంతో పంటకు పెట్టుబడి సాయంగా కేసీఆర్ ప్రారంభించిన పథకం ద్వారా గత 9 ఏండ్లలో రైతు బంధు ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో 11 విడతల్లో సుమారు 75,000 కోట్లు జమ చేసాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మొదటి సారి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా ఎకరానికి 7500 కాకుండా 5000 ఇచ్చి, రెండో విడతా పూర్తిగా ఎగ్గొట్టి,మూడో పంటకు 4 ఎకరాల పైన ఉన్న రైతులందరికీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా ? అంటూ ఆయన ప్రశ్నించారు.సగం మంది రైతులకు 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా? అన్ని రకాల వడ్లకు బోనస్ అని చెప్పి, ఇప్పుడు సన్నాలకు అని మాటమార్చి బోనస్ ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకోవాలా, అంటూ ఫైర్ అయ్యారు.రైతులకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయకుండా, రైతు నడ్డి విరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నాయని రైతు భరోసా వేసి సంబరాలు చేస్తున్నారన్న విషయం రైతులకు స్పష్టంగా అర్థం అయ్యే రైతు సంబరాల్లో రైతులెవ్వరు. పాల్గొనటం లేదన్నారు. ఇది ఎన్నికల స్టంట్ గానే రైతులు చూస్తున్నారనీ, ఇప్పటికైనా సంబరాల పేరిట ఎన్నికల డ్రామాలు ఆపి రైతులకిచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు ఏర్పాటు చేస్తాం,

- పాఠశాల నూతన అదనపు గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూన్ 26:**

గత ఏడాది నుండి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన అదనపు గదులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు, సదుపాయాలు కల్పిస్తామని ఆయన తెలిపారు పాఠశాల విద్యార్థులందరూ కూడా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఉపాధ్యాయులు తమ విధులకు తప్పనిసరిగా హాజరవుతూ విద్యాబోధన సక్రమంగా విద్యార్థులకు చేరే విధంగా ప్రత్యేక చొరవ తీసుకొని విద్య బోధన చేయాలన్నారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే వంశీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, కౌన్సిలర్లు గౌరీ శంకర్ ,ఖాదర్ ,రఫీ , విద్యార్థులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలి

**ప్రతీ దుకాణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలి**

**బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**





**వనపర్తి వెలుతురు జూన్ 26:**

నకిలీ విత్తనాల చెలామణిని అరికట్టాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మరియు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ వనపర్తిని నకిలీ విత్తన రహిత జిల్లాగా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడటమే పరమావధిగా అధికారులు అంకితభావంతో కృషి చేయాలన్నారు. వానాకాలం పంటల సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కోరారు. నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందని, ముఖ్యంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మార్కెట్లలోకి అమ్మకానికి వచ్చిన అన్ని రకాల విత్తనాలను నిరోధించాలని కోరారు. ఇతర ప్రాంతాల నుంచి నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, నకిలీ విత్తనాల తయారీదారులు, విక్రేతలను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గడువు ముగిసిన విత్తనాలను, లైసెన్స్ లేకుండా విక్రయించే వాటిని, ఒక ప్రాంతంలో లైసెన్స్ కలిగి ఉండి వేరేచోట విక్రయాలు జరిపితే..వారిపైనా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ దుకాణంలో నిల్వలు, ధరల పట్టిక ప్రదర్శించాలని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తన విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, నిషేధిత విత్తనాల నిల్వ, సరఫరా కేంద్రాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని, నకిలీ విత్తనాల కేసులతో సంబంధం ఉన్న పాత నేరస్థులను తహసీల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు బెల్ట్ షాపుల పై స్పెషల్ డ్రైవ్

**- దొంగచాటుగా నిర్వహించే బెల్ట్ షాపులపై ఉక్కుపాదం**

**- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు వెలుతురు జూన్ 26:**

గ్రామాలలో అక్కడక్కడా దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు మరోమారు సూచించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరోమారు గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఉక్కుపాదం మోపాలన్నారు.. గ్రామాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోడానికి ఇటీవల పలివెల గ్రామంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పర్యటించిన సందర్భంలో పలువురు మహిళలు గ్రామంలో దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తు మద్యం అమ్ముతున్నారని గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకొచ్చారు... గ్రామాలలో దొంగచాటుగా బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని మీ దృష్టికి వస్తే వెంటనే సమాచారం ఇవ్వండని బెల్ట్ షాపులు నిర్వహించే వాళ్ళపైన కఠిన చర్యలు తీసుకుంటామని మాట ఇచ్చారు... ఈరోజు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా మరో మారు బెల్ట్ షాపుల నిర్వహణపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని నిర్ణయించారు... మొదటగా మునుగోడు మండలంలోని గ్రామాల్లో ఎంతమంది దొంగచాటుగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో జాబితా సిద్ధం చేయాలని పోలీసులను ఆదేశించారు... మద్యం ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ముఖ్యంగా యువత చెడు వైపు వెళ్లడానికి మద్యం కారణమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు... మునుగోడు నియోజకవర్గంలో యువత చెడు వ్యసనాలకు పాల్పడకుండా ఉండడానికే బెల్ట్ షాపుల నిర్మూల, గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలన ను కఠినంగా చేపడుతున్నామని అన్నారు, బెల్ట్ షాపులు నిర్మూలించిన తర్వాత గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొందని ఆ వాతావరణాన్ని మరింత పటిష్టంగా ముందుకు తీసుకెళ్లడానికి అనునిత్యం ప్రయత్నం చేస్తూనే ఉంటామన్నారు...

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేద ప్రజలపై భారం పడకుండా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి ప్రయత్నం

**గ్రామాలకు దగ్గరగా ఉన్న వాగుల నుండి ఉచితంగా ఇసుక తీసుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అధికారులకు ఫోను**

**ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలకు మానవతా దృక్పథంతో తక్కువ ధరకే కంకర ను ఇవ్వాలని క్రషర్ యజమానులను కోరిన రాజ్ గోపాల్ రెడ్డి**

**మునుగోడు వెలుతురు జూన్ 26:**



ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేద ప్రజలకి ఆర్థిక భారం పడకుండా చూడాలని క్రషర్ యజమానులను కోరారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో మునుగోడు మండలానికి చెందిన పలు గ్రామాల కు చెందిన ఇందిరమ్మ ఇల్లులు మంజూరైన లబ్ధిదారులు కలిసి స్థానికంగా వున్న వాగుల నుండే ఉచితంగా ఇసుకను తీసుకునే విదంగా అనుమతులు ఇప్పించాలని గౌరవ ఎమ్మెల్యే గారిని కోరారు.... వెంటనే మైనింగ్ అధికారులు, కలెక్టర్ గారితో మాట్లాడి అనుమతులు ఇవ్వాలన్నారు...గౌరవ ఎమ్మెల్యే చెప్పిన విదంగానే అనుమతులు ఇస్తామని అధికారులు ఫోన్ లో తెలిపారు... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమయ్యే కంకర (కాంక్రీట్ లో ఉపయోగించే చిన్న సైజు రాయి) ను తక్కువ ధరకు ఇవ్వాలని క్రషర్ యజమానులను సైతం కోరారు.. మానవత దృక్పథంతో ఈ పని చేయండని గౌరవ ఎమ్మెల్యే కోరిన వెను వెంటనే క్రషర్ యజమానులు కూడా తమవంతుగా ధరలు తగ్గిస్తామని చెప్పారు... మరో వైపు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉన్న సిమెంట్ పరిశ్రమల యజమానులతో కూడా మాట్లాడి ఇందిరమ్మ ఇల్లులు నిర్మించుకునే పేదవారికి తక్కువ ధరకు సిమెంటు లభించేలా ప్రయత్నిస్తాన ని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు... గత పది సంవత్సరాలుగా పేదవారు సొంతింటి కలకు దూరంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేశామని ఆ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం వైపు నుండి వచ్చే నిధులతోపాటు, పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ఉచితంగా ఇసుక ఇవ్వడంతో పాటు, నిర్మాణానికి అవసరమయ్యే మెటీరియల్ కాస్ట్ తగ్గించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు....

## సమాజం లో మార్పు , చైతన్యం కోసం ఏ బి జి పి

- రాష్ట్ర కార్యదర్శి బి.చంద్రశేఖర్



**కరీంనగర్ వెలుతురు జూన్ 26:**

సమాజంలో మార్పు, చైతన్యం కోసం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ నిరంతరం పనిచేస్తుందని ఏబి జి పి రాష్ట్ర కార్యదర్శి బి. చంద్రశేఖర్ తెలిపారు. ఏ బి జి పి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. నేటి సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహనా సదస్సులు నిర్వహించడం, సైబర్, క్రైమ్ ల పైన అవగాహనా పెంపొందించడానికి ఏ బి జి పి తగిన కార్యచరణలతో ముందు కొనసాగాలని తెలిపారు. రైతులకు విత్తనాలు, పేస్టిసైడ్స్ కొనుగోలు సమయంలో చూసుకోవాల్సిన అంశాలను తెలియపరచాలని సూచించారు. ఆన్లైన్ గేమింగ్ లపైన అవగాహనా సదస్సులు చేపట్టాలని , ప్రజలను చైతన్యం చేసే దిశగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సమావేశంలో చర్చించారు. అనంతరం జూన్ 8వ తేదీన జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశ వివరాలు రాష్ట్ర కార్యదర్శి బి. చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్, జిల్లా బాద్యులు నలువాల రాజేందర్,సురభి శ్రీధర్,సత్యనారాయణ రావు, హరి ప్రసాద్,తిప్పర్తి శ్రీనివాస్, రాజశేఖర్,మాణితేజ, అశోక్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్రంగా నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

- సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు వినతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 26**

ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరించి మండల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, రామన్నపేట ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతు రావుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల ల పెంటయ్య మాట్లాడుతూ, ఆసుపత్రిలో 22 మంది డాక్టర్లకు కేవలం నలుగురు మాత్రమే రెగ్యులర్ గా ఉండడం వచ్చే డాక్టర్లు కూడా సకాలంలో రాకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రసవాలు కూడా సరిగ్గా జరగడం లేదని అన్నారు. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి పెచ్చులుడి రోగులపై పడి ప్రమాదాలు జరుగుతున్నాయని గతంలో ప్రకటించిన మాదిరిగా 100 పడకలుగా మార్చి నూతన భవనానికి నిధులు కేటాయించి సమస్య పరిష్కారం చేయాలన్నారు. ఆస్పత్రి నిర్వహణపై పర్యవేక్షణ పెంచాలని, వెంటనే గైనకాలజిస్టును స్థానికంగా ఉండే విధంగా,కాన్పుల సంఖ్య పెరిగే విధంగా చూడాలని, పేదల వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయ భాస్కర్,బావండ్లపల్లి బాలరాజు,గొరిగె సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం,గుండాల నరేష్,గుండాల ప్రసాద్,బావండ్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**- రెండు గంటల పాటు అన్ని సమస్యల్ని క్షుణ్ణంగా తెలుసుకున్న జిల్లా కలెక్టర్**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 26**

రోగులతో, ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఆసుపత్రి నిర్వహణపై కలెక్టర్ తీవ్ర అసహనం.ఆసుపత్రి సమస్యపై కలెక్టర్ కు సిపిఎం నాయకుల వినతి. డ్యూటీలో ఉన్నట్టు చూపిస్తూ ఐదుగురు డాక్టర్లు గైర్హాజరైన తీరుపై సీరియస్ అయిన కలెక్టర్.తాగడానికి మంచినీళ్లు లేక బయట నుండి నీళ్లు తెచ్చుకుంటుంటే ఏం చేస్తున్నారు.విధులు సక్రమంగా నిర్వహించని డాక్టర్లకు షోకాజు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.డెంటల్ డాక్టర్ రాకున్నా రెగ్యులరగా వచ్చి వైద్యం చేస్తున్నట్లు రికార్డులో ఉండటం ఏంటని ప్రశ్నించారు.గతం కంటే కాన్పుల సంఖ్య ఎందుకు తగ్గిందని, దానికి గల కారణాలు ఏమిటని ఆరా తీశారు.15 మంది స్టాఫ్ నర్స్ లకు ఒకే కామన్ టాయిలెట్ ఉందని తెలిపిన స్టాఫ్ నర్సులు. సానిటేషన్ నిర్వహణ సరిగా లేకపోవడంతో ఏజన్సీ కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి సీరియస్ అయిన కలెక్టర్. పేదలకు వైద్యం అందించే ఆసుపత్రీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలుంటాయాన్ని హెచ్చరిక.రోగులపట్ల ప్రేమాగా ఉండాలని, బయటికి మందులు రాయవద్దని, దురుసుగా మాట్లాడవద్దని స్టాఫ్ నర్సులకు సూచన.

## మానవత్వం చాటుకున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆటో యూనియన్ నీర్నేంల



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 26:**

మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య)లక్ష్మీనరసింహస్వామి ఆటో యూనియన్ సభ్యులు అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న తోటి సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసినారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహ స్వామి ఆటో యూనియన్ నీర్నంల సభ్యులు గంగుల వెంకటరెడ్డి,నేమనంది యాదయ్య,నోముల శంకరయ్య,ఎండి మహిముద్దీన్,కోయగూర సైదులు,ఏ బూసి లింగస్వామి,సుర్వి నరేష్, నేమనంది. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిల్క్ శాలువాలు వద్దు- చేనేత శాలువాలు వాడండి

చేనేత శాలువాలు మాత్రమే వాడాలని మునుగోడు నియోజకవర్గ నాయకులు, ప్రజలకు పిలుపునిచ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు జూన్ 26:**

తనను కలవడానికి వచ్చే వాళ్ళు , తనకు శాలువాలు కప్పాలనుకునే వాళ్ళు సిల్క్ శాలువాలు తీసుకురాకుండా చేనేత శాలువాలతో రావాలని మునుగోడు నియోజకవర్గ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం లో నేతన్నల తయారచేసే చేనేత శాలువాలను మాత్రమే తీసుకురావాలని అన్నారు... మునుగోడు నియోజకవర్గం లో ఎంతోమంది నేతన్నలు నేత పని పై ఆధారపడి జీవిస్తున్నారని, నేతన్నలు నేసే శాలువాలు తీసుకోవడం వల్ల వారికి ఉపాధి కల్పించిన వాళ్లమవుతామని అన్నారు... ఈరోజు నుండి తన దగ్గరికి వచ్చే ప్రతి ఒక్కరు కూడా మునుగోడు నియోజకవర్గ చేనేత కుటుంబాలు నేసే శాలువాలు మాత్రమే తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## శ్రీశైల మల్లన్న అభిషేకం స్పర్శ దర్శనం చేసుకున్న శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ సభ్యులు.



**మెదక్ తూప్రాన్ వెలుతురు న్యూస్ :**

తూప్రాన్ పట్టణ శ్రీ దుర్గా మాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు గురువారం ఉదయం శ్రీశైలం లోని దివ్య భవ్య మహిమాన్విత పుణ్య క్షేత్రం అయిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున ఆలయం లో స్పర్శ దర్శనం చేసుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్ రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దగ్గర ఉండి ప్రత్యేక పూజలు చేయించి అత్యంత ప్రామాణికమైన శ్రీశైల మల్లన్న స్పర్శ దర్శనం చేయించి ఆలయ సంప్రదాయ పద్ధతిలో అభిషేకం హారతి అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో తూప్రాన్ మున్సిపల్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ లయన్ కుమ్మరి రమేష్, లయన్ గరిగే నర్సింగ్ రావు,తాటి విశ్వం,వడియారం నరసింహులు.ఈఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయనం – గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం – శుక్ల పక్షం రోజు బృహస్పతివాసరే ఆర్ద్ర నక్షత్రం అమృతకాలం – రాహుకాలంలో స్పర్శ దర్శనం చేసుకోవడం వలన వ్యాపార వృద్ధి చెంది దినదిన అభివృద్ధి చెందుతామని తెలిపారు. సూర్యోదయం కంటే ముందు మల్లన్న దర్శనం ఎంతో మేలు చేసే గొప్ప శుభ ఫలితాలను ఇస్తుంది అని అన్నారు. సర్వేజనా సుఖినో భవంతు శుభమస్తు...అని వేదపండితులు ఆశీర్వచన ఇచ్చారని తెలిపారు. గోమాతను పూజించండి గోమాతను సంరక్షించండి!! అదే మన కర్తవ్యం అని తెలిపారు.

## విద్యార్థులను "ఇన్స్ పైర్" చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ వెలుతురు న్యూస్ జూన్ 26:**

మెదక్ కలెక్టరేట్ కార్యాలయ చాంబర్లో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ , సైన్స్ అధికారి రాజిరెడ్డి, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, తో కలిసి ఇన్స్ పైర్ మన క్" పోస్టర్ ను ఆవిష్కరించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఆలోచన శక్తిని పెంపొందించి పరిశోధనల వైపు మళ్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ,కేంద్ర విద్యా శాఖ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ మరియు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ ఆధ్వర్యంలో "ఇన్స్ పైర్ మనక్" అవార్డ్స్ పేరిట బాల శాస్త్రవేత్తలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మన జిల్లాలో ఎక్కువ మంది విద్యార్థులు ఉపయోగించుకునేలా ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు ఇందులో భాగంగానే "ఇన్స్ పైర్ మన క్" పోస్టర్ ను ఆవిష్కరించేమని తెలిపారు.అనంతరం జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ మాట్లాడుతూ అన్ని యాజమాన్యాలలో విద్యనభ్యసిస్తున్న 6 నుండి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు వారి ప్రాజెక్టులను ఆన్లైన్లో www.inspireawards-dst.gov.in ద్వారా సెప్టెంబర్ 15వ తేదీ లోపు నమోదు చేసుకోవాలన్నారు ఎంపికైన విద్యార్థికి 10 వేల రూపాయలు మంజూరు చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శనమూర్తి మరియు జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి లు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 84.33 % బియ్యం పంపిణీ పూర్తి

- జిల్లాలో 520 రేషన్ షాప్ లో బియ్యం పంపిణీ కొనసాగుతోంది

- జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్



**మెధక్ వెలుతురు న్యూస్ జూన్ 26:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ గడువు 30.06.2025 తేదీ వరకే ఉన్నది మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 84.33 % బియ్యం పంపిణీ పూర్తి అయింది. జిల్లాలో 520 రేషన్ షాప్ లో బియ్యం పంపిణీ కొనసాగుతోంది కావున ప్రతి రేషన్ కార్డు దారుడు సంబందిత రేషన్ షాప్ నందు తప్పనిసరిగా తమ బయోమెట్రిక్ వేసి సన్న బియ్యం తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్ బియ్యం పంపిణీ గడువు ముగిసేలోపు మీరు మీ పక్కనున్న రేషన్ దుకాణానికి వెళ్లి మూడు నెలల బియ్యం తీసుకోవాలి. అదే విధంగా సన్న బియ్యం పంపిణీ తేది పొడగించబడదు అని ప్రకటన లో తేలిపారు.

## ప్రైవేట్ బస్సు బోల్తా: పలువురికి గాయాలు

**మహబూబ్ నగర్,జూన్ 26( వెలుతురు):**

నాగర్ కర్నూల్ జిల్లాలో దోమలపెంట వద్ద ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తాపడింది. శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బ్రేకులు ఫెయిల్ అయి అదుపుతప్పి బోల్తాపడడంతో పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. భక్తులు హైదరాబాదు నుండి శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలి

- యువత చెడు మార్గాల పట్ల ఆకర్షితం కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలి
- మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.
- చెడు అలవాట్ల వైపు ఆలోచన వస్తే తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- డ్రగ్స్ వాడము, ఇతరులను వాడనీయము. సమాచారం తెలిస్తే 1908 సమాచారం ఇవ్వాలి
- జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు.

**మెదక్ వెలుతురు న్యూస్ జూన్ 26 :**




అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్,జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు. డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హితవు పలికారు. గురువారం జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్, మాదకద్రవ్యాల నిర్మూలన శాఖ సమన్వయంతో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ , సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి రుబీనా ఫాతిమా, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్ అండ్ బి ఈ.ఈ సర్దార్ సింగ్, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్, మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, తో కలిసి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నుంచి రాందాస్ చౌరస్తా వరకు నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ,ఎస్పీ ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు, ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనగా ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల క్రీడా ప్రాంగణం నుండి రాందాస్ చౌరస్తా మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ఉత్సాహభరితంగా కొనసాగింది. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దుఃఖం అధికంగా ఉంటుందని, చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. యువత డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, క్రమశిక్షణ చాలా కీలకమని, వీటిని ఎట్టి పరిస్థితులలో కోల్పోవద్దని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లలు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తాము కష్టాలు పడుతూ పిల్లలకు మంచి సౌకర్యాలు కల్పిస్తారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో దుర్వినియోగం చేసుకోవద్దని, మనం చెడు అలవాట్లకు గురైతే తల్లిదండ్రులు పడే క్షోభ వర్ణనాతీతమని, ఇది గుర్తుంచుకొని యువత మెలగాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మనమందరం పనిచేయాలని, డ్రగ్స్ నియంత్రణలో పోలీసు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు, పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ పై అవగాహన పొందాలని తద్వారా డ్రగ్ రహిత సమాజాన్ని చూడగలుగుతామన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వల్ల మనుషులు విచక్షణ కోల్పోయి అనేక నేరాలు చేస్తున్నారని , అనేక కేసులు మత్తు పదార్థాల వలన నమోదు అవుతున్నాయని తెలిపారు.. నేటి యువతరం డ్రగ్స్ వాడడం, ఇతరులను వాడనీయం, అనే నానుడితో ముందుకు పోతూ



మత్తు పదార్థాలు సేవించిన వారి వివరాలు తెలిస్తే 1908 సమాచారం అందించాలని , సైబర్ నేరాలు అరికట్టేందుకు (1930) సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా యువతకు పలు సూచనలు సలహాలు అందించారు. రాందాస్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మత్తు పదార్థాలను దరిచేరనీయమని, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. డ్రగ్స్ ఫ్రీ సమాజం . విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై మత్తు పదార్థాల పట్ల విరక్తిని కలిగించేలా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రదర్శించి అవగాహన పరిచారు. డ్రగ్స్ వ్యతిరేక సంతకాల ప్రచారం, డ్రగ్స్ కు నో జీవితానికి ఎస్ అనే నినాదం ప్రతి ఒక్కరి హృదయాన్ని తాకింది. తదనంతరం గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు అందించాలి

రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు







**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 26**

అర్హత గల ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పార్లమెంట్ సభ్యులు నగేష్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఉమ్మడి జిల్లా శాసనసభ్యులు కోవ లక్ష్మి, గడ్డం వినోద్, పాయల్ శంకర్, మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, అనిల్ జాదవ్, రామారావు పటేల్, హరీష్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, అర్హత గల ప్రతి లబ్దిదారుడికి అందించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అమలు చేసే బాధ్యత అధికారులదేనని, ఎలాంటి జాప్యం లేకుండా పథకాలు అమలు చేయడంలో సమన్వయంతో పని చేయాలని, గ్రామసభలలో సేకరించిన లబ్దిదారుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో అధికారులు బాధ్యతగా విధులు నిర్వహిస్తూ నిర్ణీత సమయం లోగా పథకాలను అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం రైతుభరోసా పథకం ద్వారా 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలను అర్హత గల రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని, వానాకాలం పంట సాగుకు పెట్టుబడి సాయం అందించిందని తెలిపారు. రుణమాఫీ పథకం ద్వారా 2 లక్షల రూపాయల లోపు రుణం గల రైతులకు 21 వేలకోట్ల రూపాయలు మాఫీ చేసిందని, ప్రతి గ్రామాన్ని జిల్లా కేంద్రానికి అనుసంధానించేలా రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి లబ్దిదారుడికి అందించే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్ర కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల శాఖ మంత్రి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించేందుకు అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని తెలిపారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చేపట్టిన చర్యలలో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందించడంతో పాటు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాకు మంజూరైన 10 వేల 128 ఇందిరమ్మ ఇండ్లలో 3 వేల 355 ఇండ్లకు బేస్మెంట్ మార్కింగ్ చేయడం జరిగిందని, 458 ఇండ్లకు సంబంధించిన బేస్మెంట్ స్థాయి బిల్లులు చెల్లించడం జరిగిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని, ఓరియంట్ సిమెంట్ యాజమాన్యంతో మాట్లాడి సిమెంట్ రాయితీతో అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో 2 లక్షల 53 వేల 844 రేషన్కార్డులకు 3 నెలలకు సరిపడా రేషన్ సన్నబియ్యంను అందించడం జరుగుతుందని, నూతన రేషన్కార్డు కొరకు అందిన 7 వేల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, త్వరగా అర్హులకు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 1 లక్షా 42 వేల 500 లబ్దిదారులకు 500 రూపాయలకే గ్యాస్ అందించడంతో పాటు దాదాపు 1 లక్షా 53 వేల మంది లబ్దిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు జిల్లాలో చేస్తున్న వ్యవసాయ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని, పంట సాగులో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువుల విక్రయం, వినియోగాన్ని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 2 వేల 148 దరఖాస్తులు వచ్చాయని, సాదాబైనామా సంబంధిత దరఖాస్తులను మినహా మిగతా దరఖాస్తులను దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. వానాకాలం పంటకు పెట్టుబడి సాయాన్ని అందిస్తూ ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా జిల్లాలోని 1 లక్షా 52 వేల 442 మంది రైతుల ఖాతాలలో 198 కోట్ల 58 లక్షల 37 వేల 377 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 26**

రైస్ మిల్లర్లు సి.ఎం.ఆర్. డెలివరీ నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్మిల్లర్లతో సి.ఎం.ఆర్. డెలివరీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన సి.ఎం.ఆర్. (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సకాలంలో డెలివరీ పూర్తి చేయని పక్షంలో ధాన్యం దెబ్బతినే అవకాశం ఉంటుందని తెలిపారు. మిల్లుల వారిగా పెండింగ్లో ఉన్న లక్ష్యాల వివరాలను తెలుసుకొని అధికారులు, రైస్మిల్లర్లు సమన్వయంతో పని చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం వేలంలో వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలని, లేని పక్షంలో తగు చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. డిఫాల్టర్లుగా ఉన్న రైస్ మిల్లర్లు త్వరగా నగదు జమ చేయని పక్షంలో వచ్చే సీజన్లో ధాన్యం కేటాయించబడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల లో పుస్తకాలు, యూనిఫామ్ అమ్మడాన్ని నియంత్రించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ.

**మునుగోడు, జూన్ 26 (వెలుతురు):**




ప్రైవేట్ విద్యా సంస్థలలో పుస్తకాలు,యూనిఫాంలు అమ్మడాన్ని నియంత్రించకపోతే దాడులు చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని కైరళి పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా లభించిన పుస్తకాలు, యూనిఫామ్స్ ని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి సీజ్ చేశారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు గోపగోని ఉదయ్,సాయి కృష్ణ, నాగరాజు,రాజు,శంకర్, రామ్ చరణ్,దశరథ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 26**

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధి దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ క్రమంలో లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య కోసమే పట్టాలపైకి కారు

- హాట్‌టాపిక్‌గా యువతి వ్యవహారం



**హైదరాబాద్,జూన్ 26( వెలుతురు):**

శంకర్ పల్లి రైలు పట్టాలపై కారు తీసుకెళ్లిన లేడీ కేసులో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది.. ఆత్మహత్య చేసుకునేందుకు కారుతో సహా పట్టాల మీదకి వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తాను ఉంటున్న ఫ్లాట్ నుంచి కార్ తో సహా బయటికి వచ్చింది సోనీ. తన దగ్గరున్న కుక్కను నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వదిలి వెళ్ళిపోయింది. సూసైడ్ చేసుకోవడానికి కార్ తీసుకొని రైలు పట్టాలపైకి వచ్చింది. కుటుంబ కలహాలే దీనికి ప్రధాన కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మీలో జాబ్ చేయాలని సోనీ ప్రయత్నం చేసింది.. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.. మరోవైపు తాను పనిచేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ నుంచి ఉద్యోగం తొలగించారు. తల్లిదండ్రుల ఆర్మీ జాబు నిరాకరణ, ఉద్యోగం పోవడంతో మానసిక ఆందోళన చెందింది. కార్ తో సహా ట్రైన్ కు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేసింది. అయితే ఇదంతా రీల్స్ కోసమని తొలుత భావించారు. వివరాల్లోకి వెళితే రైలు పట్టాలపై ఓ యువతి హల్‌చల్ చేసింది. ఆమె నిర్వాకంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. నాగులపల్లి–శంకర్‌పల్లి మార్గంలో పట్టాలపై సుమారు 7 కి.మీ మేర యువతి కారు నడిపింది. కారును అడ్డగించిన స్థానికులను ఆమె చాకుతో బెదిరించింది. అదే మార్గంలో వస్తున్న ఓ రైలు లోకో పైలట్ గమనించి ట్రైన్‌ను ఆపారు. స్థానికులు అతికష్టం మీద యువతిని పట్టుకున్నారు. యువతి చేసిన పనితో సుమారు 2 గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం శంకర్‌పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టాలపై కారు నడిపిన యువతిని లక్నోకి చెందిన రవికా సోనీగా గుర్తించారు. రీల్స్ కోసమే ఈ నిర్వాకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తించినట్లు సమాచారం. ఇటీవల రవికా సోనీని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ క్రమంలో ఆమె మతిస్థిమితం కోల్పోయిందా? డ్రగ్స్ తీసుకుందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం యువతిని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు

**- దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది**

**- భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య**



**ముంబై,జూన్ 26( వెలుతురు):**

భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ‘ చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి‘ అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు. బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో ఆయన అరెస్టు కావడంతో.. లా చదవలేక పోయారన్నారు.

# నీటి కాలుష్యం - ప్రజారోగ్యాన్ని మింగేస్తున్న మౌన కిల్లర్..!

ప్రపంచం అభివృద్ధి బాట పట్టినప్పటికీ, మనిషి ఆరోగ్యాన్ని గాఢంగా ప్రభావితం చేస్తూ మౌనంగా నాశనం చేస్తున్న ప్రధాన సమస్యల్లో ఒకటి నీటి కాలుష్యం. తాగడానికి, వంటకు, పంటలకు, పరిశ్రమలకు ఉపయోగించే నీరు కాలుషితమవుతున్న వేగాన్ని చూస్తే భవిష్యత్ పట్ల భయమేస్తోంది. మానవుడే కాలుష్యానికి ప్రధాన కారణం కావడం విషాదకరం. వ్యవసాయంలో అధికంగా వాడుతున్న యూరియా, పెస్టిసైడ్లు భూమిలోకి జారిపడి భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయి. పరిశ్రమల నుండి విడుదలయ్యే రసాయనాలు నదుల్లో కలిసిపోతున్నాయి. నగరాల్లో మురుగు నీరు శుద్ధి లేకుండా నేరుగా నదుల్లోకి వెళ్లడం వల్ల, మంచినీటి మూలాలు బాక్టీరియా, వైరస్, రసాయనాలతో కలుషితమవుతున్నాయి.ఈ కాలుష్యం ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. గిల్డీడ, హేపటైటిస్, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జల జనిత వ్యాధులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శుద్ధి చేసిన నీటి అందుబాటు లేకపోవడంతో చిన్న పిల్లలు, గర్భిణులు, వృద్ధులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వరదల సమయంలో కలుషిత నీటి కారణంగా ప్రాణాపాయం మరింత పెరుగుతుంది.

ప్రభుత్వాలు ఈ సమస్యను ప్రాధాన్యతతో తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశ్రమలపై పర్యావరణ నియంత్రణలు గట్టిగా అమలు చేయాలి. మురుగు నీటి శుద్ధి కేంద్రాలు అన్నిచోట్ల ఉండాలి. గ్రామాల్లో సురక్షితమైన తాగునీటి పథకాలను విస్తరించాలి. పాఠశాల స్థాయి నుంచే నీటి శుభ్రత, భద్రతపై అవగాహన కల్పించాలి.ప్రజలుగా మన బాధ్యత కూడా అత్యంత కీలకం. రసాయనాల వాడకాన్ని తగ్గించాలి. కుళ్ళిపోయే చెత్తనీటి వానాలు, డ్రైనేజీలు మంచినీటి మూలాలకి దూరంగా ఉంచాలి. తాగునీటిని పరిగణనలోకి తీసుకుని జాగ్రత్తగా వాడాలి. స్వచ్ఛతలో భాగస్వాములవ్వాలి.

నీటి కాలుష్యం మౌనంగా ఉన్నా, దాని ప్రభావం గట్టిగా వినిపిస్తోంది – మానవ సమాజం ఆరోగ్యాన్ని మింగేస్తూ..! దీనిని పట్టించుకోకపోతే రానున్న తరాలకు నీరు అవసరం కాదు, ఔషధమే మిగిలి పోతుంది. కాబట్టి ఇప్పటికైనా నీటి కాలుష్యాన్ని అరికట్టే దిశగా మనం మొదలు పెట్టాలి. ఇకనీటిని జీవనాధారంగా చెప్పుకుంటాం. అయితే అదే నీరు కాలుష్యమైతే జీవితాన్ని బలితీసుకునే ప్రాణాంతక ముప్పుగా మారుతుంది.

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో శుద్ధతలేని నీరు రోజురోజుకీ కోట్లాది ప్రజల జీవితాలను ముప్పు పాలుచేస్తోంది. ఈ సమస్యపై ఐక్యరాజ్యసమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO), సీఎస్‌ఈ వంటి సంస్థలు వరుస హెచ్చరికలు జారీ చేసినా, ప్రభుత్వాల వైఖరి మాత్రం ‘గత అనుభవాలు గాలికొదిలే’ ధోరణిలోనే ఉంది. నీటి కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య ముప్పులు, ఆర్థిక నష్టాలు, ప్రభుత్వాల నిర్లక్ష్యం, పరిష్కార మార్గాలపై సమగ్రంగా విశ్లేషిద్దాం.

ఒక్క డయేరియా వల్లే మన దేశంలో సంవత్సరానికి సుమారు 15 లక్షల మంది పిల్లలు మరణిస్తున్నారని కేంద్ర పర్యావరణ పరిశోధనా సంస్థ (CSE) చెబుతోంది. ఈ సమాచారం దాదాపు దశాబ్ద కాలంగా అందుబాటులో ఉంది. అయినా, దీని తీవ్రత తగ్గడం లేదు.ప్రతి సంవత్సరం సుమారు 3.5 కోట్ల మంది నీటి ద్వారా సంక్రమించే వ్యాధులకు గురవుతున్నారు.వాటి వల్ల 7.3 కోట్ల పనిదినాలు కోల్పోయి, దాదాపు రూ.36,600 కోట్ల ఆర్థిక నష్టం జరుగుతోంది.WHO అంచనా ప్రకారం, ప్రతి ఇంటికీ శుద్ధతగిన తాగునీటి సరఫరా చేస్తే, 4 లక్షల మరణాలు నివారించవచ్చని స్పష్టం చేసింది.2025 వానాకాలానికి ముందే ఒడిశాలో 6 జిల్లాల్లో కలరా వ్యాప్తి, పదుల సంఖ్యలో మరణాలు జరిగాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలతో కలరా వేగంగా వ్యాప్తి చెందుతోంది. 2024లో ఏపీలో 9 జిల్లాల్లో కలరా, 20 జిల్లాల్లో 110కి పైగా డయేరియా అవుట్ బ్రేక్స్ నమోదయ్యాయి.తెలంగాణలో ప్రతి సంవత్సరం సగటున 3.5 లక్షల డయేరియా కేసులు నమోదవుతున్నాయి.విషజలాలతో పాటు, చెత్త మడుగుల వల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగీ, మలేరియా లాంటి వ్యాధులు ప్రజల జీవనాన్ని ముప్పు చేస్తోంది.నీటి పైపులు మురుగుకాల్వల గుండా వేయడం, లేదా పాత గొట్టాల లీకేజీల వల్ల మురుగు నీరు తాగునీటిలో కలుస్తోంది.క్లోరినేషన్ (chlorination) పద్ధతులు చాలా చోట్ల పాటించట్లేదు.నీటి నాణ్యత పరీక్షలు చాలా చోట్ల జరుగడంలేదు.ప్రజలకు అందాల్సిన సురక్షిత తాగునీటి హక్కు గాలికొదిలే హక్కుగా మారింది.

అతిసారం, డయేరియా లాంటి వ్యాధులు వయసులు తేడా లేకుండా పిల్లల నుంచి వృద్ధుల దాకా ప్రభావితం చేస్తూ జీవితాలను నాశనం చేస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో చిన్నపిల్లల మరణాలలో ప్రధాన కారణంగా డయేరియా ఉందని యునిసెఫ్ నివేదికలు చెప్పుతున్నాయి.

ఇంటింటికీ రక్షిత నీటి సరఫరామిషన్ భగీరథ, జల జీవన్ మిషన్ వంటి పథకాలు కేవలం ప్రకటించినంత మాత్రాన సరిపోవు.వాటి అమలులో నాణ్యత, పారదర్శకత అవసరం.ప్రతి మండలానికి నీటి పరిశీలన కేంద్రం ఏర్పాటు చేసి, ప్రతి వారం పరీక్షలు జరగాలి. మునిసిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ప్రత్యేక నీటి పరిశుభ్రత అధికారులను నియమించాలి.పాఠశాల స్థాయిలోనే నీటి శుద్ధత, చేతుల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలి.పీహెచ్సీలు, ప్రాంతీయ ఆసుపత్రుల్లో రోగ నిర్ధారణ పరీక్షలతోపాటు ప్రాథమిక చికిత్సలు అందుబాటులో ఉంచాలి.

స్థానికంగా ప్రజలే స్వచ్ఛతపై నిఘా పెట్టే విధంగా పబ్లిక్ మానిటరింగ్ టీమ్‌లను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే సామాజిక చైతన్యం అవసరం. కానీ ప్రజలు కూడా,చెత్త పారవేసే స్థలాలను నియంత్రించాలి.ఇంట్లో నీటిని కడిగి, ఉడికించి తాగాలి.పారిశుద్ధ్య పట్ల చురుకుగా వ్యవహరించాలి. తల్లి–దతండ్రులు తమ పిల్లలకు ఆరోగ్యపు అలవాట్లు నేర్పాలి.WHO లెక్కల ప్రకారం, డయేరియా వ్యాధిని నియంత్రిస్తే భారతదేశానికి 10,100 కోట్ల డాలర్లు ఆదాయం సమకూరుతుందని అంచనా.పని దినాలు పెరుగుతాయి.వైద్య ఖర్చులు తగ్గుతాయి.జీవనప్రమాణాలుమెరుగవుతాయి. సామాజికంగా ఆరోగ్యమే అభివృద్ధికి మార్గం.భారతదేశం ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలంటే, మౌలిక సదుపాయాలన్నింటిలో నీరు అత్యంత ప్రాథమికం. కానీ అదే నీరు జీవితాలను బలితీసుకుంటుంటే, అది ఒక బలహీన దేశానికి మించిన సాక్ష్యం మరొకటి ఉండదు. ప్రభుత్వాలు పాలసీ స్థాయిలో చర్యలు తీసుకోవాలి. ప్రజలు జీవిత శైలిలో మార్పు తీసుకురావాలి. నీటి స్వచ్ఛత అనేది తాగునీటి సమస్య మాత్రమే కాదు – అది ఆరోగ్య, ఆర్థిక, సామాజిక, మనోభావాల ముడిపాటు.ఈ పరిస్థితిని మార్చాలంటే నీటి పట్ల మన దృక్పథాన్ని మార్చుకోవాలి. ప్రతి నీటి బొట్టు విలువైనదని గుర్తించాలి. నీటిని వృథా చేయకుండా, భద్రపరిచే విధంగా ప్రవర్తించాలి. చెరువులను, వాగులను శుభ్రపరచాలి. వర్షపు నీటిని నిల్వ చేసుకునే హరిత పద్ధతులను (రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్) ప్రోత్సహించాలి. పంచాయతీలు, మున్సిపాలిటీలు, ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని తమ విధిగా భావించాలి.విద్యార్థులు, యువతలో జల చైతన్యం పెంపొందించాలి. పాఠశాలల స్థాయిలోనే నీటి సంరక్షణపై అవగాహన కలిగించాలి. కుటుంబం స్థాయిలోనూ నీటిని వృథా చేయకుండా చూసుకోవాలి.

అన్నింటికన్నా ముఖ్యంగా – ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు. ప్రతి ఒక్కరి బాధ్యత. మనం అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే నీరు మళ్లీ మన జీవితాలను కాపాడుతుంది.నీటి రక్షణ అంటే భవిష్యత్ తరాల రక్షణ. ఇది తాత్కాలిక ప్రచారం కాదు – దీని కోసం దీర్ఘకాలిక, స్థిరమైన చర్యలు అవసరం. నీరు మన జీవితాన్ని బతికించిందంటే, ఇప్పుడు మన వంతుగా దానిని బతికించాల్సిన సమయం వచ్చిందని గుర్తించాలి.



**మన్నారం నాగరాజు**

**తెలంగాణ లోక్‌సత్తా పార్టీ**

**రాష్ట్ర అధ్యక్షుడు**

# హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ లో రిటర్న్స్ తగ్గుతున్నాయా



**హైదరాబాద్, జూన్26 ( వెలుతురు):**

హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ లో రిటర్న్స్ తగ్గుతున్నాయా అంటే ఔననే సమాధానమే వస్తోంది. ఎన్ఆర్ఐలు రియల్ ఎస్టేట్ని ఇన్వెస్ట్మెంట్గా చూస్తుంటారు. కాగా, ఒక ఎన్ఆర్ఐ దంపతులు 15ఏళ్ల క్రితం హైదరాబాద్లో అపార్ట్మెంట్ కొనుగోలు చేయగా, ఇప్పుడు వారికి 0.5శాతమే రిటర్నులు వచ్చినట్టు చెబుతున్నారుఎన్ఆర్ఐ దంపతులకు హైదరాబాద్‌లో చేదు అనుభవం! 2010లో హైదరాబాద్‌లో ఒక ఎన్ఆర్ఐ దంపతులు చేసిన రియల్ ఎస్టేట్ పెట్టుబడి నిరాశపరిచే లాభాలతో ముగిసింది. ఆస్తిని అధిక ధరకు విక్రయించినప్పటికీ, అమెరికన్ డాలర్ల పరంగా వారి వార్షిక రాబడి 15 సంవత్సరాల్లో కేవలం 0.5% మాత్రమే ఉందని లెక్కించారు. ఇది వారి అంచనాల కంటే చాలా తక్కువ.రియల్ ఎస్టేట్పై ఫోకస్ చేసిన ఈ ఎన్ఆర్ఐ దంపతులు హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలోని మంత్రీ సెలెస్టియా ప్రాజెక్ట్‌లో 1,198 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న 3బీహెచ్కే అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. వారు 2010లో ఆస్తిలో పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. తొమ్మిది సంవత్సరాలు ఈఎంఐల ద్వారా బిల్డర్‌కు వాయిదాలలో డబ్బులు చెల్లించారు. 2019 నాటికి, వారు డెవలపర్‌కు రూ.59.34 లక్షలు చెల్లించారు. అదనంగా, వుడ్ వర్క్, మరమ్మతుల కోసం మరో రూ. 5 లక్షలు ఖర్చు చేశారు. దీంతో వారి మొత్తం పెట్టుబడి రూ. 64.34 లక్షలకు చేరుకుంది. కొనుగోలు సమయంలో, ఇది అప్పటి ఎక్స్ఛేంజ్ రేటు ప్రకారం 111,740 డాలర్లు.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ద్వారా అపార్ట్‌మెంట్ వారికి 2019లో, అంటే వారి ప్రారంభ పెట్టుబడి పెట్టిన తొమ్మిది సంవత్సరాల తర్వాత లభించింది. దానిని 2024లో రూ. 90 లక్షలకు విక్రయించారు. అయితే, రూ. 90,000 నుంచి బ్రోకర్ ఫీజులు, రూ. 4.2 లక్షల దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను మినహాయించిన తర్వాత, వారికి రూ. 84.9 లక్షలు (సుమారు 109,090 డాలర్లు) చేతికి అందాయి.అపార్ట్‌మెంట్‌ను స్వాధీనం చేసుకున్న తర్వాత ఐదేళ్ల పాటు దానిని అద్దెకు ఇవ్వడం ద్వారా వారికి రూ. 12 లక్షలు రెంటల్ ఇన్కమ్ వచ్చింది. 30% ఆదాయపు పన్ను– సుమారు రూ. 1.2 లక్షల నిర్వహణ, మరమ్మతు ఖర్చులను మినహాయించిన తర్వాత, వారికి రూ. 7.2 లక్షలు నికర అద్దె ఆదాయం (సుమారు 11,200 డాలర్లు) మిగిలింది.మొత్తంగా, విక్రయం– అద్దె ఆదాయం రెండింటినీ కలిపి, వారికి సుమారు 120,000 డాలర్లు వచ్చాయి. ఇది వారు డాలర్ల పరంగా మొదట పెట్టుబడి పెట్టిన దానికంటే 8,260 డాలర్లు మాత్రమే ఎక్కువ. ఇది డాలర్లలో 0.5% వార్షిక రాబడికి సమానం!నేను లెక్కలు వేసినప్పుడు, అదే డబ్బును ఎస్ అండ్ పీ 500 ఇండెక్స్ ఫండ్‌లో పెట్టి ఉంటే, ఈ రోజు దాని విలువ 210కే డాలర్ల కంటే ఎక్కువగా ఉండేది. ఇది రియల్ ఎస్టేట్‌ను తక్కువ చేసి మాట్లాడటం కాదు, అవకాశ వ్యయం, రూపాయి విలువ తరుగుదలు, భారతదేశంలో ఆస్తి కొనుగోలు చేసేటప్పుడు ఎన్ఆర్ఐలు ఎదుర్కొనే రాజీలను ప్రతిబింబిస్తుంది,” అని కొనుగోలుదారు పేర్కొన్నారు.చాలా మంది గృహ కొనుగోలుదారులు హైదరాబాద్లో రియల్ ఎస్టేట్ నిర్ణయాలను ఫోమో ప్రభావంతో తీసుకోవద్దని హెచ్చరించారు. ఒక రెడ్డిట్ యూజర్.. తొందరపడి కొనుగోలు చేయడానికి బదులుగా, ఎన్ఆర్ఐలు తిరిగి వచ్చిన తర్వాత ఆరు నెలల పాటు అద్దెకు ఉండాలని, వారు కోరుకునే ప్రాంతానికి 5 కి.మీ. పరిధిలో ఉండాలని, తద్వారా ఇతర ఎంపికలను పరిశీలించి, మరింత సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవచ్చని సలహా ఇచ్చారు.”నా సోదరుడు, హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు, గాంధీపేట్‌లో ప్రధాన రహదారికి చాలా దగ్గరగా ఫోమో కారణంగా అధిక ధరకు ఒక ఆస్తిని కొనుగోలు చేశాడు. అతను ఇప్పుడు 1.5 సంవత్సరాలుగా దానిని విక్రయించడానికి ప్రయత్నిస్తున్నాడు, కానీ అతనికి అసలు ధర కూడా రావట్లేదు” అని ఆ యూజర్ రాశారు.లాడర్7 వెల్త్ ప్లానర్స్ ఆర్థిక సలహాదారు సురేష్ సదాగోపన్, ఈ విశ్లేషణపై స్పందించారు. ఈ విశ్లేషణ ఒకేసారి పెట్టుబడి పెట్టినట్లుగా భావిస్తుందని, అయితే వాస్తవానికి, 2010 నుంచి 2019 వరకు ఒక కాల వ్యవధిలో చెల్లింపులు జరిగి ఉండవచ్చని సూచిస్తున్నారు. అటువంటి సందర్భాలలో, వార్షికంగా 0.5% చొప్పున చక్రవడ్డీ రేటును ఉపయోగించి రాబడులను లెక్కించడం మరింత ఖచ్చితమైనదని అభిప్రాయపడ్డారు.గృహ రుణం ఉందా? లేదా? వంటి కీలక వివరాలు లేవని కూడా ఆయన పేర్కొన్నారు. కొనుగోలుదారు రుణం తీసుకున్నట్లయితే, అదనపు వడ్డీ ఖర్చు వాస్తవ పెట్టుబడిని గణనీయంగా పెంచుతుందని, చివరికి ఆస్తిపై ప్రభావవంతమైన రాబడిని లేదా లాభ మార్జిన్‌ను తగ్గిస్తుందని వివరించారు.

## ఆదివాసీల హక్కులు బాధ్యత మంత్రి సీతక్కదే

**- అణచివేత నుంచి వారిని కాపాడాలి**

**- మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ ప్రకటన**



**ములుగు,జూన్ 26( వెలుతురు):**

ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ గురువారం ఒక లేఖలో పేర్కొన్నారు. ములుగు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాల్లో ఫారెస్టు అధికారులు, పోలీసులు ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తరతరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న ప్రజలను అరెస్టులు, కేసుల బెదిరింపులతో గూడేలను ఖాళీ చేయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆదివాసీ బిడ్డ, మాజీ నక్సలైట్‌గా ప్రాచుర్యంలో ఉన్న సీతక్క సొంత నియోజకవర్గంలో ఈ విధంగా జరగడం సిగ్గుచేటు, అవమానకరమని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న ధనసరి అనసూయ ఎందుకు ఆదివాసీల గురించి మాట్లాడడం లేదనేది అందరూ మాట్లాడుకుంటున్నారని తెలిపారు. భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌పై, 1996లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన పీసా చట్టంపై, 2006లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఎఫ్‌ఆర్‌ఏ, 1/70 చట్టాన్ని సీతక్క మరచిపోయిందా.. అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ ఆదివాసీలు, భారత రాజ్యాంగం గురించి పదే పదే మాట్లాడుతున్నది రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదా అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణకు పూర్తి బాధ్యత సీతక్క వహించాలని మావోయిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, బుద్ధిజీవులు కొన్ని వేల సంవత్సరాలుగా ఈ దేశ సందపను కాపాడుతున్న ఈ దేశ మూలవాసులైన ఆదివాసీలను కాపాడుకోవడం బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఆదివాసీలు అడుగుతున్నది భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు, నిర్ణయాధికారంతో అభివృద్ధిని కోరుకుంటున్నారని, అందరూ వారి హక్కుల అమలు కోసం అండగా ఉండాలని జగన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## తెలంగాణ బోనాలు, ఆచారం, ఆత్మ, అంతరంగం

# 600 ఏళ్ల వైభవ చరిత్ర



తెలంగాణ నేల పులకించిపోయే, ప్రజల ఆత్మవిశ్వాసానికి, భక్తికి, సాంస్కృతిక వికాసానికి అద్దం పట్టే అపురూప వేడుక బోనాలు. 600 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పండుగ, కేవలం ఒక ఆచారం మాత్రమే కాదు ఇది సామూహిక జీవనం, ప్రకృతి ఆరాధన, మరియు మానవ సంబంధాలకు ప్రతీక. ఆషాఢ మాసంలో నెల రోజులు కొనసాగే ఈ పండుగ, తెలంగాణ సంస్కృతికి ఒక వెన్నెముక.
బోనాల చారిత్రక పరిధి: కాలగమనంలో ఒక పయనం బోనాల మూలాలు లోతుగా పాతుకుపోయి ఉన్నాయి. ప్రధానంగా రెండు విభిన్న చారిత్రక కథనాలు ప్రచారంలో ఉన్నాయి:
తెలంగాణ బోనాలు తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైనది కావడానికి అనేక చారిత్రక, సాంస్కృతిక మరియు సామాజిక కారణాలు ఉన్నాయి. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, ఈ ప్రాంత ప్రజల అస్తిత్వానికి, చరిత్రకు, మరియు జీవనశైలికి ప్రతీక.

### చారిత్రక మూలాలు
### : ప్రాంతీయ సంక్షోభం, స్థానిక దైవత్వం

బోనాల పండుగకు సంబంధించిన అత్యంత ప్రసిద్ధ కథనం 1813లో హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో సంభవించిన ప్లేగు వ్యాధితో ముడిపడి ఉంది. ఈ వ్యాధి వేల మంది ప్రాణాలను హరించినప్పుడు, స్థానిక ప్రజలు, ముఖ్యంగా ఉజ్జయిని నుండి తిరిగి వచ్చిన సైనిక బెటాలియన్, మహాకాళి అమ్మవారిని ప్రార్థించారు. వ్యాధి శాంతించిన తర్వాత అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని మొక్కుకున్నారు. వారి మొక్కు నెరవేరిన తరువాత, లాల్‌దర్వాజా వద్ద అమ్మవారిని ప్రతిష్ఠించి, కృతజ్ఞతా భావంతో బోనాలు సమర్పించడం ప్రారంభించారు.
ఇలాంటి ప్లేగు వ్యాధులు ఇతర ప్రాంతాల్లో వచ్చి ఉండవచ్చు, కానీ ఈ నిర్దిష్ట చారిత్రక సంఘటన, దానితో ముడిపడిన భక్తి, మరియు ఆ వ్యాధి ప్రబలిన హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాల చరిత్ర బోనాలను తెలంగాణకు ప్రత్యేకంగా నిలిపింది. ఈ సంఘటన స్థానిక ప్రజల మనస్సుల్లో లోతుగా నాటుకుపోయింది.

### గ్రామదేవతల ఆరాధన సంప్రదాయం

: లోతైన పాతుకుపోయిన వేర్లు
బోనాలు కేవలం మహాకాళి అమ్మవారికి మాత్రమే కాకుండా, తెలంగాణలోని అంకాలమ్మ, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ వంటి అనేక గ్రామదేవతలకు కూడా అంకితం చేయబడిన పండుగ. తెలంగాణ ప్రాంతంలో గ్రామదేవతల ఆరాధన సంప్రదాయం చాలా ప్రాచీనమైనది మరియు లోతుగా పాతుకుపోయింది. ప్రతి గ్రామానికి ఒక గ్రామదేవత, వారి గ్రామ ప్రజల ఆరోగ్య, ఐశ్వర్యాలను కాపాడే శక్తిగా విశ్వసిస్తారు. బోనాలు ఈ గ్రామదేవతల పట్ల భక్తిని, కృతజ్ఞతను వ్యక్తం చేసే ఒక ప్రధాన మార్గం. ఇతర ప్రాంతాల్లో కూడా గ్రామదేవతల ఆరాధన ఉన్నప్పటికీ, తెలంగాణలో బోనాలు జరిపే పద్ధతి, దానిలోని సంప్రదాయాలు (ముఖ్యంగా పోతురాజులు, ఘటం, రంగం, ఊరడి వంటివి) ఒక ప్రత్యేకమైన శైలిని కలిగి ఉన్నాయి.
సాంస్కృతిక వ్యక్తీకరణ, జానపద కళలు
బోనాలు తెలంగాణలోని జానపద కళలు మరియు సాంస్కృతిక వ్యక్తీకరణలకు ఒక వేదిక. పోతురాజుల వీరోచిత నృత్యాలు, డప్పు వాయిద్యాల హోరు, పూనకం వచ్చిన మహిళలు చేసే నృత్యం, మరియు బోనం కుండలను అలంకరించే తీరు – ఇవన్నీ తెలంగాణ గ్రామీణ జీవితం, కళలు, మరియు సంస్కృతిలో అంతర్భాగాలు. ఇతర ప్రాంతాల్లో ఇలాంటి జానపద ఆచారాలు ఉన్నప్పటికీ, బోనాలలో ఇవన్నీ ఒక సమగ్రమైన పండుగ రూపంలో కలిసిపోయాయి.
ప్రాంతీయ అస్తిత్వం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత, బోనాల పండుగ తెలంగాణ అస్తిత్వానికి, ప్రాంతీయ గుర్తింపునకు ఒక బలమైన చిహ్నంగా మారింది. కొత్త రాష్ట్ర ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి, దాని వైభవాన్ని మరింత పెంచింది. ఇది తెలంగాణ ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలపై చూపిన గౌరవం మరియు వాటిని ప్రపంచానికి చాటిచెప్పాలనే తపనను సూచిస్తుంది. ఈ పండుగ తెలంగాణ ప్రజలలో ఒక విధమైన భావోద్వేగ అనుబంధాన్ని, ఐక్యతను పెంచుతుంది, జీవనశైలి, భౌగోళిక అనుకూలత
బోనాలు ఆషాఢ మాసంలో, వానాకాలం ప్రారంభంలో జరుగుతాయి. ఈ సమయంలో ప్రజలు వ్యవసాయ పనులు ప్రారంభించి, మంచి పంటలు పండాలని, వ్యాధులు రాకూడదని అమ్మవారిని ప్రార్థిస్తారు. ఈ పండుగ వ్యవసాయ ఆధారిత సమాజానికి, దాని జీవనశైలికి దగ్గరి సంబంధం కలిగి ఉంది. తెలంగాణ భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, మరియు ప్రజల జీవనశైలి బోనాల ఉత్సవాలకు అనుకూలంగా ఉంటాయి.
ఈ కారణాలన్నీ కలిసి బోనాలను తెలంగాణకు ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన పండుగగా నిలబెట్టాయి. ఇది కేవలం ఒక పూజ మాత్రమే కాదు, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, మరియు ప్రజల ఆత్మకు ప్రతీక.
తెలంగాణ బోనాలు తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైనది కావడానికి అనేక చారిత్రక, సాంస్కృతిక మరియు సామాజిక కారణాలు ఉన్నాయి. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు,

### చారిత్రక మూలాలు:

ప్రాంతీయ సంక్షోభం, స్థానిక దైవత్వం
బోనాల పండుగకు సంబంధించిన అత్యంత ప్రసిద్ధ కథనం 1813లో హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో సంభవించిన ప్లేగు వ్యాధితో ముడిపడి ఉంది. ఈ వ్యాధి వేల మంది ప్రాణాలను హరించినప్పుడు, స్థానిక ప్రజలు, ముఖ్యంగా ఉజ్జయిని నుండి తిరిగి వచ్చిన సైనిక బెటాలియన్, మహాకాళి అమ్మవారిని ప్రార్థించారు. వ్యాధి శాంతించిన తర్వాత అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని మొక్కుకున్నారు. వారి మొక్కు నెరవేరిన తరువాత, లాల్‌దర్వాజా వద్ద అమ్మవారిని ప్రతిష్ఠించి, కృతజ్ఞతా భావంతో బోనాలు సమర్పించడం ప్రారంభించారు.
ఇలాంటి ప్లేగు వ్యాధులు ఇతర ప్రాంతాల్లో వచ్చి ఉండవచ్చు, కానీ ఈ నిర్దిష్ట చారిత్రక సంఘటన, దానితో ముడిపడిన భక్తి, మరియు ఆ వ్యాధి ప్రబలిన హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాల చరిత్ర బోనాలను తెలంగాణకు ప్రత్యేకంగా నిలిపింది. ఈ సంఘటన స్థానిక ప్రజల మనస్సుల్లో లోతుగా నాటుకుపోయింది.

### గ్రామదేవతల ఆరాధన సంప్రదాయం:

లోతైన పాతుకుపోయిన వేర్లు
బోనాలు కేవలం మహాకాళి అమ్మవారికి మాత్రమే కాకుండా, తెలంగాణలోని అంకాలమ్మ, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ వంటి అనేక గ్రామదేవతలకు కూడా అంకితం చేయబడిన పండుగ. తెలంగాణ ప్రాంతంలో గ్రామదేవతల ఆరాధన సంప్రదాయం చాలా ప్రాచీనమైనది మరియు లోతుగా పాతుకుపోయింది. ప్రతి గ్రామానికి ఒక గ్రామదేవత, వారి గ్రామ ప్రజల ఆరోగ్య, ఐశ్వర్యాలను కాపాడే శక్తిగా విశ్వసిస్తారు. బోనాలు ఈ గ్రామదేవతల పట్ల భక్తిని, కృతజ్ఞతను వ్యక్తం చేసే ఒక ప్రధాన మార్గం. ఇతర ప్రాంతాల్లో కూడా గ్రామదేవతల ఆరాధన ఉన్నప్పటికీ, తెలంగాణలో బోనాలు జరిపే పద్ధతి, దానిలోని సంప్రదాయాలు (ముఖ్యంగా పోతురాజులు, ఘటం, రంగం, ఊరడి వంటివి) ఒక ప్రత్యేకమైన శైలిని కలిగి ఉన్నాయి.

### సాంస్కృతిక వ్యక్తీకరణ, జానపద కళలు బోనాలు

తెలంగాణలోని జానపద కళలు మరియు సాంస్కృతిక వ్యక్తీకరణలకు ఒక వేదిక. పోతురాజుల వీరోచిత నృత్యాలు, డప్పు వాయిద్యాల హోరు, పూనకం వచ్చిన మహిళలు చేసే నృత్యం, మరియు బోనం కుండలను అలంకరించే తీరు – ఇవన్నీ తెలంగాణ గ్రామీణ జీవితం, కళలు, మరియు సంస్కృతిలో అంతర్భాగాలు. ఇతర ప్రాంతాల్లో ఇలాంటి జానపద ఆచారాలు ఉన్నప్పటికీ, బోనాలలో ఇవన్నీ ఒక సమగ్రమైన పండుగ రూపంలో కలిసిపోయాయి.

### ప్రాంతీయ అస్తిత్వం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత, బోనాల పండుగ తెలంగాణ అస్తిత్వానికి, ప్రాంతీయ గుర్తింపునకు ఒక బలమైన చిహ్నంగా మారింది. కొత్త రాష్ట్ర ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి, దాని వైభవాన్ని మరింత పెంచింది. ఇది తెలంగాణ ప్రజలు తమ సంస్కృతి, సంప్రదాయాలపై చూపిన గౌరవం మరియు వాటిని ప్రపంచానికి చాటిచెప్పాలనే తపనను సూచిస్తుంది. ఈ పండుగ తెలంగాణ ప్రజలలో ఒక విధమైన భావోద్వేగ అనుబంధాన్ని, ఐక్యతను పెంచుతుంది5. జీవనశైలి, భౌగోళిక అనుకూలత
బోనాలు ఆషాఢ మాసంలో, వానాకాలం ప్రారంభంలో జరుగుతాయి. ఈ సమయంలో ప్రజలు వ్యవసాయ పనులు ప్రారంభించి, మంచి పంటలు పండాలని, వ్యాధులు రాకూడదని అమ్మవారిని ప్రార్థిస్తారు. ఈ పండుగ వ్యవసాయ ఆధారిత సమాజానికి, దాని జీవనశైలికి దగ్గరి సంబంధం కలిగి ఉంది. తెలంగాణ భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, మరియు ప్రజల జీవనశైలి బోనాల ఉత్సవాలకు అనుకూలంగా ఉంటాయి.
ఈ కారణాలన్నీ కలిసి బోనాలను తెలంగాణకు ఒక ప్రత్యేకమైన, విశిష్టమైన పండుగగా నిలబెట్టాయి. ఇది కేవలం ఒక పూజ మాత్రమే కాదు, తెలంగాణ చరిత్ర, సంస్కృతి, మరియు ప్రజల ఆత్మకు ప్రతీక.

### ప్రాచీన గ్రామీణ దేవతా ఆరాధనతో అనుసంధానం:

మరికొందరు చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం, బోనాలు అంతకంటే ప్రాచీనమైనవి. ఇది దక్కన్ పీఠభూమిలో విస్తృతంగా ఉన్న గ్రామ దేవతల ఆరాధనలో భాగం. శ్రీకృష్ణదేవరాయల కాలంలోనే (సుమారు 600 సంవత్సరాల క్రితం) బోనాల ఉత్సవాలు జరిగాయని, తానీషా పాలనలో గోల్కొండ కోటలో ఘనంగా జరిగేవని ప్రచారంలో ఉంది. సర్వాయి పాపన్న వంటి వీరులు కూడా గ్రామ దేవతలకు బోనాలు సమర్పించినట్లు ఆధారాలున్నాయి. ఈ కోణంలో చూస్తే, బోనాలు కేవలం ప్లేగు విపత్తుకు సంబంధించినవి కాకుండా, వేల సంవత్సరాలుగా ప్రజల జీవనశైలిలో, వ్యవసాయ సంస్కృతిలో, ప్రకృతి ఆరాధనలో అంతర్లీనంగా ఉన్న ఒక లోతైన సాంస్కృతిక ఆచారం.

### బోనం:

నైవేద్యం కాదు, తల్లికి ప్రసాదం
"బోనం" అనే పదం "భోజనం" నుంచి ఉద్భవించింది. ఇది కేవలం ఒక నైవేద్యం కాదు, ప్రజలు తమ సొంత ఇంట్లో వండిన ఆహారాన్ని తమ తల్లికి ప్రేమతో, ఆప్యాయతతో సమర్పించే ప్రసాదం. కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో బియ్యం, పాలు, బెల్లం కలిపి వండి, వేప ఆకులు, పసుపు, కుంకుమ, దీపంతో అలంకరించి, తమ తలలపై మోస్తూ దేవాలయాలకు ఊరేగింపుగా వెళ్తారు. ఈ దృశ్యం తెలంగాణ సంస్కృతికి ఒక పవిత్రమైన చిహ్నం. బోనంలో ఉండే పసుపు, వేప ఆకులు అంటువ్యాధుల నుంచి రక్షణకు, పరిశుభ్రతకు ప్రతీకలుగా భావిస్తారు. ఇది ఆరోగ్యం, శ్రేయస్సు కోసం అమ్మవారిని ప్రార్థించే ఒక రూపం.

### ఆషాఢమాసం:

అమ్మవారి పుట్టింటి సందర్శన ఆషాఢ మాసంలోనే బోనాలు జరగడానికి ఒక ప్రత్యేకమైన విశ్వాసం ఉంది. ఈ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వస్తారని, ఈ సమయంలో భక్తులు తమ సొంత కూతురు ఇంటికి వచ్చినట్లుగా భావించి, ఆమెకు ఇష్టమైన భోజనాన్ని (బోనాన్ని) సమర్పించి, తమ ప్రేమను చాటుకుంటారని నమ్మకం. ఇది తల్లి-బిడ్డల అనుబంధాన్ని, కుటుంబ విలువలను ప్రతిబింబిస్తుంది. ఈ నెల రోజుల పండుగలో ప్రతి ఆదివారం ఒక ప్రధానమైన ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయి, ఉదాహరణకు గోల్కొండ బోనాలు, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు, లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాలు మొదలైనవి.
బోనాల ఆచారాలు: సంప్రదాయం, శక్తి, సామూహికత బోనాల పండుగలో ప్రతి ఆచారానికి ఒక లోతైన అర్థం ఉంది:

### పోతురాజులు:

బోనాల ఊరేగింపులో పోతురాజులు ఒక విలక్షణమైన పాత్ర పోషిస్తారు. పోతురాజులు అమ్మవారి సోదరులుగా, గ్రామ దేవతలకు కాపలాదారులుగా భావిస్తారు. పసుపు, కుంకుమ పూసుకుని, డప్పుల మోతలకు అనుగుణంగా నాట్యం చేస్తూ, కొరడాలతో తమను తాము కొట్టుకుంటూ, ఉత్సాహాన్ని, శక్తిని ప్రదర్శిస్తారు. వారి ఉనికి దుష్ట శక్తులను దూరం చేస్తుందని నమ్మకం.
ఘటం:
పండుగ ప్రారంభానికి ముందు ఆలయాల్లో ఘటాలు ప్రతిష్ఠిస్తారు. ఇవి అమ్మవారి రూపాన్ని అలంకరించిన రాగి కుండలు. ఈ ఘటాలను పూజారి తన తలపై మోస్తూ ఊరేగింపులో పాల్గొంటాడు. పండుగ చివరి రోజున ఈ ఘటాలను నిమజ్జనం చేస్తారు. ఘటం అమ్మవారి తాత్కాలిక నివాసంగా, ఆమె శక్తికి ప్రతీకగా భావిస్తారు.

### రంగం:

బోనాలు సమర్పించిన మరుసటి రోజున జరిగే రంగం ఒక ఆధ్యాత్మిక ప్రక్రియ. ఇందులో ఒక మహిళ అమ్మవారిని తనలోకి ఆహ్వానించి, భవిష్యవాణి (భవిష్యత్తు గురించి లేదా గ్రామానికి సంబంధించిన విశేషాలు) చెబుతుంది. ఇది ప్రజల సందేహాలను నివృత్తి చేసి, వారికి మార్గనిర్దేశం చేస్తుందని నమ్మకం.

### బలి/గ్రామ రక్షణ:

పూర్వం, దుష్ట శక్తుల నివారణకు, గ్రామ రక్షణకు దున్నపోతులను బలి ఇచ్చేవారు. కాలక్రమేణా, ఈ పద్ధతి మారి, ప్రస్తుతం కోడిపుంజులను లేదా మేకలను బలివ్వడం ఆనవాయితీగా మారింది. ఇది ప్రతికూల శక్తులను పారద్రోలి, గ్రామానికి సుభిక్షాన్ని చేకూర్చాలనే కోరికను సూచిస్తుంది.

### తొట్టెలు:

భక్తులు రంగురంగుల కాగితం, కర్రలతో చేసిన చిన్న తొట్టెలను అమ్మవారికి మొక్కుబడిగా సమర్పిస్తారు. ఇది తమ భక్తిని చాటుకునే ఒక సృజనాత్మక మార్గం.

### ఊరేగింపులు, డప్పు వాయిద్యాలు:

డప్పుల మోతలు, డ్యాన్సులు, కేరింతలు బోనాల ఊరేగింపులకు ఒక ప్రత్యేకమైన ఉత్సాహాన్నిస్తాయి. ఇది సామాజిక సంబరం, ఉల్లాసానికి ప్రతీక.
బోనాల సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక కోణాలు బోనాలు కేవలం ఒక మతపరమైన పండుగకు అతీతంగా, తెలంగాణ సమాజంలో అనేక కోణాలను ప్రభావితం చేస్తాయి,

### సామాజిక ఐక్యత:

బోనాలు కుల, మత భేదాలకు అతీతంగా ప్రజలందరినీ ఒకచోట కలుపుతాయి. కుటుంబాలు, బంధువులు, స్నేహితులు ఈ పండుగను జరుపుకోవడానికి ఏకమవుతారు, తద్వారా సామాజిక బంధాలు బలపడతాయి.

### సృజనాత్మక వ్యక్తీకరణ:

బోనం కుండల అలంకరణ, తొట్టెల తయారీ, పోతురాజుల వేషధారణ, మరియు నృత్యాలు ప్రజల సృజనాత్మకతను వెలికితీస్తాయి. ఇది జానపద కళలు, చేతివృత్తుల పరిరక్షణకు దోహదపడుతుంది.

### ఆర్థిక ప్రభావం:

బోనాల పండుగ స్థానిక ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా ఊతం ఇస్తుంది. చిన్న వ్యాపారులు, పూల వ్యాపారులు, పండ్లు, ప్రసాదాల తయారీదారులు, డప్పు వాయిద్యకారులు, కళాకారులు వంటి అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పండుగ సమయంలో వస్త్రాలు, ఆభరణాలు, గృహోపకరణాల కొనుగోళ్లు కూడా పెరుగుతాయి.

### పర్యాటకం:

తెలంగాణ ప్రభుత్వం బోనాలను రాష్ట్ర పండుగగా గుర్తించి, దీనిని విస్తృతంగా ప్రచారం చేయడంతో, దేశ విదేశాల నుంచి పర్యాటకులు ఈ పండుగ వైభవాన్ని చూడటానికి ఆసక్తి చూపుతున్నారు, తద్వారా పర్యాటక రంగానికి కూడా ఊతం లభిస్తుంది.
పర్యావరణ స్పృహ:
వేప ఆకుల వాడకం, మట్టి కుండల వినియోగం వంటివి పర్యావరణ అనుకూల ఆచారాలను సూచిస్తాయి.

### ముగింపు:

బోనాలు – తెలంగాణ ఆత్మ యొక్క జీవనదీ ప్రవాహం బోనాలు తెలంగాణ ప్రజల ఆత్మ, విశ్వాసం, మరియు వారసత్వాన్ని ప్రతిబింబించే ఒక జీవనదీ ప్రవాహం. 600 ఏళ్ల చరిత్రలో ఎన్నో మార్పులు వచ్చినా, బోనాల సారం, దాని వెనుక ఉన్న భక్తి, సామాజిక ఐక్యత చెక్కుచెదరలేదు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో, తెలంగాణ పల్లెపల్లెనా, పట్నపట్నానా మారుమోగే డప్పుల శబ్దాలు, అమ్మవారి నామస్మరణ, బోనాల శోభ తెలంగాణ అస్తిత్వాన్ని, దాని అద్భుతమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెబుతాయి. ఇది కేవలం ఒక పండుగ కాదు, ఇది తెలంగాణ ఆత్మ, దాని చరిత్ర, మరియు భవిష్యత్తుకు మార్గదర్శకం..



పూనేం కల్పన

# మద్యం మాఫియాను పెంచి పోషించారు

**- ఐదేళ్ల పాలనలో రైతులను నట్టేట ముంచారు**

**- ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కులేదు**

**- జగన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల**


**విజయవాడ,జూన్ 26 ( వెలుతురు):**
ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతున్నా జగన్ కనీసం పట్టించుకోలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని కూడా నిర్లక్ష్యంగానే వదిలేశారని విమర్శలు చేశారు. ఆరునెలల్లో మొత్తం ప్రాజెక్టులు పూర్తి చేస్తానని జగన్ చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్ట్‌ని కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కనీసం వైసీపీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని.. ఇప్పుడేమో 2.0 అంటూ మొహం చూపిస్తాడట అని ఎద్దేవా చేశారు వైఎస్ షర్మిల. 'ప్రజలను నమ్మించే ప్రయత్నం జగన్ చేస్తాడట. ఆయనకి ప్రజా సమస్యలు కాదు.. కావాల్సినవి బలప్రదర్శనలు. అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు. జగన్ చేసిన బలప్రదర్శనలకు ముగ్గురు బలి అయ్యారు. ఆయన ప్రదర్శనలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్లు ఒప్పుకుంటారా..? వివేకా బాబాయినీ హత్య చేయించి సునీత మీదే తోశాడు. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్లకు సింగయ్య మృతి మీద అబద్దాలు చెప్పడం ఒక లెక్కా..? వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపించింది. హత్య చేసిన వాళ్లు, చేయించిన వాళ్లతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని సీబీఐ చెప్పింది. అయినా మేము చంపలేదు.. మాకు ఏం తెలియలేదని మాట మార్చలేదా..? ఇప్పుడు సింగయ్య హత్య కూడా అంతే' అని షర్మిల ధ్వజమెత్తారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో వేగంగా అభివృద్ధి

**- ఎపి అభివృద్ధికి చంద్రబాబు పక్కా ప్రణాళిక**

**- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్**

**రాజమండ్రి,జూన్26( వెలుతురు):**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్లానింగ్‌తో ఏపీలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఉద్ఘాటించారు. గత ఏడాది కాలంగా రూ.450 కోట్లను వివిధ ప్రాజెక్ట్‌ల కింద ఖర్చు చేశామని వెల్లడించారు. టూరిజం శాఖ తరపున ఏడు ప్రాజెక్ట్‌లకు ఈ నిధులు వెచ్చించామని తెలిపారు. గురువారం రాజమండ్రిలో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ పర్యటించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి అఖండ గోదావరి, సైన్స్ సెంటర్, ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతోందని కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. చంద్రబాబుని కలిసి పలు ప్రాజెక్ట్‌లపై కూడా చర్చించామని తెలిపారు. ఇరిగేషన్, టూరిజం అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పెహల్గాంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని



చెప్పారు. పర్యాటకులు స్వేచ్ఛగా అక్కడ ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. మరో పదిహేను రోజుల్లో అక్కడ పర్యాటకుల సందడి మొదలవుతుందని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీపై కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కీలక వ్యాఖ్యలు చేశారు. '1975 జూన్ 25వ తేదీన భారతదేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. ఇది ప్రజాస్వామ్యంపై అతిపెద్ద దాడి. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అన్ని ప్రాథమిక హక్కులను కాలరాశారు. పత్రికలపై ఆంక్షలు పెట్టి అరాచకాలు వెలుగులోకి రాకుండా అడ్డుకున్నారు. లక్షమందికిపైగా అన్యాయంగా అరెస్టులు చేశారు. ప్రజాస్వామ్యాన్ని నియంతృత్వంగా మార్చారు. సంజయ్ గాంధీ నియంతలా ప్రజల మీద పడి అరాచకాలకు పాల్పడ్డాడు. ప్రజల ఐక్యపోరాటంతో చివరకు ప్రజాస్వామ్యం విజయం సాధించింది. నియంతృత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన కోట్లాది మంది త్యాగాలను ఈ సందర్భంగా దేశం గుర్తుచేసుకుంటుంది. నేటికీ కాంగ్రెస్ ఈ దుశ్చర్యను ఖండించకుండా, పశ్చాత్తాపం లేకుండా ఉండటం చాలా దురదృష్టకరం. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పాయ్, వంటి ఎంతోమంది నేతలు అప్పటి పోరాటాలకు నేతృత్వం వహించారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికి భారీ మూల్యం చెల్లించిన ఈ చారిత్రాత్మక పోరాటం చేసిన వీరులను దేశం కృతజ్ఞతతో నేడు గుర్తుచేసుకుంటుంది. దేశం వారికి సదాగౌరవం ఇస్తుంది. నేటి తరాలకు ఎమర్జెన్సీ రోజులను వివరిస్తాం అని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ లో వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఒక భాగం అని బిజెపి ఎంపి పురంధేశ్వరి తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటే అభివృద్ధి సాధ్యమని ఆనాడు చెప్పామని అన్నారు. ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, అమరావతి, పోలవరం ఇలా అన్నింటిలో కేంద్రం సహకారం అందిస్తోందని, అనేక పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకుంటున్నామని తెలియజేశారు. చారిత్రక ప్రాధాన్యత గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్రం సాయమందిస్తోందని పురంధేశ్వరి పేర్కొన్నారు.

# పల్లెల్లో ఎన్నికల వేడి



**వరంగల్, జూన్26 ( వెలుతురు):**
స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల నిర్వహిస్తామని అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక బీసీలకు రిజర్వేషన్లు కూడా కేటాయిస్తామని వెల్లడించింది. బిసీల రిజర్వేషన్ల విషయంలో అనేక న్యాయపరమైన సమస్యలో ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం కాస్త వెనుకడుగు వేసినట్టు తెలుస్తోంది. ఇటీవల బీసీల రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని రూపొందించి కేంద్రానికి పంపించింది. అయితే ఆ తీర్మానాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదని తెలుస్తోంది. కేంద్రం ఆమోదించిన తర్వాత అది రాష్ట్రపతి పరిధిలోకి వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే ఆ బిల్లుకు మోక్షం లభిస్తుంది. అయితే బీసీలు కేవలం తెలంగాణలో మాత్రమే లేరు కాబట్టి.. పైగా రిజర్వేషన్ల అంశం అనేది కేంద్ర పరిధిలోది కాబట్టి.. దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం ఆశించినత స్థాయిలో ఆసక్తి చూపించకపోవడంతో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం రంగంలోకి దిగింది. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి అనేక పిటిషన్లు వెళ్లాయి. ఆ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కీలక తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. వార్డుల విభజన ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది స్పందించారు. ప్రభుత్వం తరఫున ఎన్నికల నిర్వహణకు 30 రోజుల సమయం కావాలని కోరారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు 60 రోజుల గడువు కావాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసిన సర్వోన్నత న్యాయస్థానం సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను సెప్టెంబర్ లోపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.వార్డుల విభజన, ఓటర్ జాబితాలో మార్పులు , చేర్పులు.. కొత్త ఓటర్ల నమోదు.. రిజర్వేషన్లు.. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఎన్నికలు జరుగుతాయని తెలుస్తోంది.. ఇక తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాలు సాధించినప్పటికీ.. అధికార పార్టీకి ఆ ఫలితాలు అంతగా ఆనందాన్ని ఇవ్వలేదు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఏడాదిన్నర పరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో జడ్పీ చైర్మన్, ఇతర స్థానాలను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కూడా అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తామని చెబుతున్నాయి

# డిఫెన్స్ అకాడమి పేరుతో మోసం..



**నల్గొండ, జూన్26 ( వెలుతురు):**
అది పేరుకే డిఫెన్స్ అకాడమీ.. ఆర్మీ, నేవీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలంటూ హంగూ అర్భాటాలతో ప్రచారం.. రంగురంగుల బ్రోచర్లు.. మాయ మాటలు.. శాంపిల్స్ టెస్టులు.. ఇలా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అరచేతిలో వైకుంఠం మాదిరి చూపించి.. రూ.లక్షలకు రూ.లక్షలు ఫీజుల దోపిడీకి దిగుతున్నారు. రెండు మూడేండ్లలో కొలువులంటూ నయా దందాకు తేరలేపారు.అదే నల్లగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ. నిజానికి కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ స్కీమ్ తీసుకొచ్చాక.. కేంద్ర భద్రత బలగాల కొలువులు ఆశించేవారి పరిస్థితి డొలాయమానంలో పడింది.కానీ రామయ్య డిఫెన్స్ అకాడమీ మాత్రం తన మాయ మాటలతో బురిడీ కొట్టించి అడ్మిషన్ల పేరుతో ఇంటిగ్రేటేడ్ కోర్సులంటూ ప్రతి ఏటా రూ.కోట్లు దండుకుంటున్నారు. ఏండ్ల తరబడిగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ తరహా దందా జరుగుతున్నా.. జిల్లా యంత్రాంగం కన్నెత్తి అటువైపు చూడకపోవడం కొసమెరుపు.ప్రస్తుతం చర్లపల్లిలో నిర్వహిస్తున్న రామయ్య డిఫెన్స్ అకాడమీని నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నడిపేస్తున్నారు. వాస్తవంగా రామయ్య డిఫెన్స్ అకాడమీలో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ విద్యార్థులకు ఎర వేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు కేంద్ర భద్రత బలగాల కొలువులు సాధించేలా తీర్చిదిద్దుతామని నమ్మబలుకుతున్నారు. అందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.1.50 లక్షలకు పైగా వసూలు చేస్తుండడం గమనార్హం.అసలు విషయం ఏమిటంటే.. రామయ్య డిఫెన్స్ అకాడమీకి ఇంటర్మీడియట్ అనుమతులు లేవు. కానీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీలో విద్యార్థికి అడ్మిషన్ చేయించి.. చర్లపల్లిలోని రామయ్య డిఫెన్స్ అకాడమీలో క్లాసులు చెబుతుండడం కొసమెరుపు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అసలు అనుమతి లేకుండానే ఇంటర్ కాలేజీని నిర్వహించడమనేది అతిపెద్ద క్రైమ్ అని చెప్పాలి.ప్రతి విద్యార్థి దశలో కీలకంగా భావించే ఇంటర్ దశలోనే విద్యార్థిని రామయ్య డిఫెన్స్ అకాడమీ మిస్ గైడ్ చేస్తోంది. సదరు ప్రైవేటు కాలేజీలో తరగతులకు హాజరుకావాల్సి ఉన్నా.. ఏనాడూ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అడుగుపెట్టే పరిస్థితి ఉండదు.ఎందుకంటే.. అసలు రామయ్య డిఫెన్స్ అకాడమీ నుంచి తాము ఇంటర్ పూర్తి చేస్తున్నామని అనుకుంటున్నారే తప్ప.. ఇతర కాలేజీలో అడ్మిషన్ తీసుకుంటున్న సంగతి విద్యార్థులకు తెలియకుండా రామయ్య డిఫెన్స్ అకాడమీ జాగ్రత్త పడుతోంది.నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ భారీ స్థాయి దందా ఏండ్ల తరబడిగా సాగుతున్నా.. జిల్లా యంత్రాంగానికి కాసింతైనా పట్టింపులేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అసలే ఓ వైపు ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడీతో అప్రతిష్టను మూటగట్టుకుంటున్న విద్యాశాఖ.. రామయ్య డిఫెన్స్ అకాడమీ వ్యవహారాన్ని తేల్చకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో తెలియడం లేదు.జిల్లా స్థాయి అధికారులు ఉండే నల్లగొండ జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉండడం.. అధికారులు పట్టించుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేని విద్యా సంస్థల్లో చదివి దారుణంగా మోసపోయిన ఘటనలను జిల్లాకు అనుకుని ఉన్న హైదరాబాద్లో ఇటీవల కాలంలో చూశాం.కానీ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్నా.. పట్టింపులేకపోవడం దారుణమనే చెప్పాలి. ఏదైనా ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందు జాగ్రత్తగా అలర్ట్ అయ్యి విద్యార్థులను భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# కేశవ్ రావు గాయబ్...?

**హైదరాబాద్, జూన్26 ( వెలుతురు):**
మాజీ రాజ్యసభ సభ్యుడు కె. కేశవరావు కాంగ్రెస్ లో ఉన్నారా? లేరా? కేవలం కుమార్తె పదవి కోసమే ఆయన పార్టీ మారినట్లు కనపడుతుంది. ఉన్న రాజ్యసభ పదవి పోయింది. ఏదో కేబినెట్ హెూదా పదవి ఇచ్చారు కానీ కేకే కు బీఆర్ఎస్ లో ఉన్నంత ప్రాధాన్యత లేదని స్పష్టంగా అర్థమయింది. కేవలం తన కుమార్తె మేయర్ పదవిని నిలబెట్టుకోవడం కోసమే కేకే పార్టీ మారినట్లు అర్థమవుతుంది. ఆయనకు ఈ వయసులో కావాల్సింది తనకు పదవులు కాదు. తన వారసులు రాజకీయంగా నిలదొక్కుకోవడమే. అందుకే రాజ్యసభ చాలా రోజులు పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేశారు. తర్వాత ఇప్పుడు కేకే కామ్ గానే ఉన్నారు. కుమార్తె మేయర్ పదవి మాత్రం క్షేమంగా ఉండటం ఒకరకంగా ఊరటఅయినప్పటికీ ఆయన చేసిన పని సరైనదేనా? అన్నది చర్చనీయాంశమైంది. జర్నలిస్టుగా ఉన్న కే కేశవరావు తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన రాజకీయ ప్రస్థానం కాంగ్రెస్ లోనే ఎక్కువ కాలం గడిచింది. అనేక పదవులు కూడా పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తర్వాత కొత్త రాష్ట్రం ఏర్పాటయిన తర్వాత కూడా సామాజికవర్గం కోణంలో ఆయనకు రాజకీయంగా నాడు కాంగ్రెస్, ఆ తర్వాత బీఆర్ఎస్ లో మంచి ప్రిఫెరెన్స్ ఇచ్చారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత కేకే బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ కు దగ్గరయ్యారు. . కేసీఆర్ కూడా కేకేకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. పార్టీలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించారు. పార్టీలో కీలక పదవి అప్పగించడమే కాకుండా ముఖ్యమైన విషయాలను కేకేకు



కేసీఆర్ అప్పగించేవారు. దీంతో పాటు పదేళ్ల పాటు బీఆర్ఎస్ లో ఉన్న కె. కేశవరావు రెండు సార్లు రాజ్యసభ స్థానాన్ని దక్కించుకున్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. మ్యానిఫేస్టో కమిటీ నుంచి పార్టీలో ప్రధాన బాధ్యతలను కూడా కేశవరావుకు కేసీఆర్ అప్పగించారు. పార్టీలో సెక్రటరీ జనరల్ ను చేశారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా కూడా వ్యవహరించారు. అలా అన్ని రకాలుగా కేసీఆర్ కేకేను అందలం ఎక్కించారు. అంతేకాదు జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగితే ఆయన కుమార్తె విజయలక్ష్మికి మేయర్ గా నియమించారు.

అలాంటి కేశవరావు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన వెంటనే జెండా మార్చేశారు. కారణం ఏదీ చెప్పకపోయినా, చెప్పలేనంత కారణాలు లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లోనే కే కేశవరావు పార్టీ మారినట్లు నాడు స్పష్టంగా అర్థమయింది. ఎందుకంటే రాజ్యసభ పదవికి రాజీనామా చేసి పార్టీ మారాల్సిన అవసరం లేదు. కానీ కుమార్తె మేయర్ పదవి కోసమేనని అందరికీ అర్థమయింది. రాజ్యసభ పదవిని త్యాగం చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావను ప్రభుత్వం నియమించింది. కేకేకు కేబినెట్ హెూదాను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాజీనామా చేసిన రెండు రోజుల్లోనే కె.కేశవరావును నామినేటెడ్ పోస్టులో ప్రభుత్వం నియమించింది. కానీ కేకే పార్టీలో చేరిన నాటి నుంచి పెద్దగా యాక్టివ్ గా పార్టీలో కనిపించడం లేదు. అస్సలు కాంగ్రెస్ లో కేకే ఉన్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. గతంలో కాంగ్రెస్ లో ఉన్నప్పుడు తరచూ మీడియా ముందు కనిపించే కే కేశవరావు అసలు కెమెరాలవైపు కూడా చూడటం లేదు. ఆయన అనుకున్న లక్ష్యం కుమార్తె పదవిని కాపాడుకోవడమే. అది మాత్రం నెరవేరింది. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆయనను గుర్తించడం లేదన్నది వాస్తవం. ఇటీవల కేసీఆర్ ను పొగుడుతూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఎటు వైపు తీసుకెళతాయన్న చర్చ జరుగుతుంది.

# మూడు పార్టీల్లోనూ... సమరోత్సాహం

**హైదరాబాద్, జూన్26 ( వెలుతురు):**
తెలంగాణలో స్థానిక సంస్థల పదవీకాలం ముగిసి ఏడాది దాటింది. అయినా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదు. దీంతో కొందరు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. కానీ నిర్వహించలేదు. మళ్లీ కోర్టుకు వెళ్లడంతో కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇప్పుడు రిజర్వేషన్లపై పార్టీల్లో, ఆశవహుల్లో ఉత్కంఠ నెలకొంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తు లేకుండా జరుగుతాయి. దీంతో స్థానికంగా నమ్మకమైన, బలమైన నేతలకు పార్టీలు మద్దతు ఇస్తాయి. ఇక ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో అధికార కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ సమరానికి సై అంటున్నాయి. అధికార పార్టీ హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత నెలకొంది. దీంతో ఎన్నిల్లో పైచేయి సాధించేందుకు మూడు పార్టీలు యతినస్తున్నాయి. పార్టీల గుర్తుపై జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేందుకు సమాయత్తం అవుతున్నాయి. మెజారిటీ మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు దక్కించుకోవాలని ప్రణాళిక రూపొందిస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటికీ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన చాలా హామీలు నెరవేర్చలేదు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ మినహా ఏదీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందిరమ్మ ఇళ్లకు ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయి. మహిళలకు రూ.2,500 అందడం లేదు. పింఛన్లు పెరగలేదు. ఇక రైతుభరోసా గత యాసంగి, వానాకాలం కొద్దిమందికే అందింది. ఈ ఖరీఫ్‌లో దాదాపు అందరికీ పెట్టుబడి అందించారు. ఇక రైతు కూలీలకు కూడా ఏటా రూ.12 వేల సాయం కొద్ది మందికే అందుతోంది.




దీంతో పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో ఇవి ప్రభావం చూసే అవకాశం ఉంది.ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు పదేళ్ల పాలన అనుభవం, గత పాలనలో అందించిన సంక్షేమ పథకాలు ప్లస్ పాయింట్. ఇదే సమయంలో బీఆర్ఎస్‌కు ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బలమైన క్యాడర్ ఉంది. దీంతో స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. అయితే ఆ పార్టీలో ఇటీవలి పరిణామాలు, నేతల మధ్య ఐక్యత లేకపోవడం పార్టీకి ఇబ్బందిగా మారే అవకాశం ఉంది.ఇక మరో ప్రతిపక్ష పార్టీ అయిన బీజేపీకి గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా పట్టు లేదు. ఉత్తర తెలంగాణలోని కరీనంగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో మాత్రంమే కాస్త పట్టు ఉంది. వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో బీజేపీకి పెద్దగా బలం, క్యాడర్ లేవు. అయితే ఇదే సమయంలో పట్టణాల్లో బీజేపీకి యూత్ ఫాలోయింగ్ ఎక్కువ. యువ ఓటర్లు, హిందువులు బీజేపీ వెంటే ఉంటున్నారు. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో ఈసారి మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికల్లోనూ గతంకన్నా మెరుగైన ఫలితాలు సాధించాలని కమలనాథులు భావిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ గణన చేపట్టింది. దీని ఆధారంగా వార్డుల విభజన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ప్రణాళిక రూపొందిస్తోంది. అయితే ఈ అంశం కేంద్రం పరిధిలో ఉంటుంది. మరోవైపు రిజర్వేషన్లపై కోర్టులో కేసు ఉంది. ఈ తరుణంలో వార్డుల విభజనకు ఆటంకం కలుగనుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా 42 శాతం సీట్లు ఇవ్వాలని భావిస్తోంది. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు నిర్దేశిత రిజర్వేషన్లు సరైన రీతిలో అమలు కావడం ద్వారా సమాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం లభించనుంది.తెలంగాణ హైకోర్టు తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలను వేగవంతం చేయడమే కాక, ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించడంలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ ఆదేశాలను సకాలంలో అమలు చేయడం ద్వారా స్థానిక పాలనా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన బాధ్యత ఉంది. ఈ ప్రక్రియ సమర్థవంతంగా, పారదర్శకంగా జరిగితే, తెలంగాణలో స్థానిక సంస్థలు మరింత శక్తివంతంగా పనిచేసే అవకాశం ఉంది.

# సిటీలో రాకాసీ చేపలే

**హైదరాబాద్, జూన్26 ( వెలుతురు):**
హైదరాబాద్ వాసులు ఇప్పుడు చేపల గురించే ఆలోచిస్తూ భయపడుతున్నారు. తినడానికి కాదు.. చూస్తేనే వెన్నులో జలదరింపు రాకుండా ఉండటం లేదు. చెరువుల మధ్యే జీవితం గడిపే మత్స్యకారులే ఇప్పుడు వల వేసేటపుడు వెనుకడుగు వేస్తున్నారు. ఎందుకంటే వలలో పడేది మనకు ఉపయోగపడే చేపలు కాదు.. ఏకంగా 'రాకాసి' చేపలే! ఎక్కడ చూసినా ఇవే.. వాటి పేరు చెబితేనే మిగతా చేపలు దూరంగా పారిపోతాయంట. శరీరానికి కంచు కవచంలా ఉన్న ఆకారంతో, పిల్లలు కాదు పెద్దవాళ్లకూ భయం వేసేలా ఉన్న ఆ చేపలు ఇప్పుడు హైదరాబాద్ చెరువుల్లో వేట మొదలుపెట్టాయి. అసలు ఈ చేపలను చూసి మత్స్యకారులే తట్టుకోలేక కాల్చేసే దాకా వెళ్లారంటే.. అసలు వ్యవహారం ఎంత తీవ్రమో మీరు ఊహించగలరు. అసలు విషయంలోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది జీవనోపాధిగా చేపల వేటను ఆధారంగా చేసుకుంటున్నారు. చెరువులు, నదులు, వాగులు ఇవన్నీ మన మత్స్యకారుల కడుపు నింపే జల వనరులు. కానీ తాజాగా హైదరాబాద్‌లోని చర్లపల్లి చెరువు వద్ద భయానక మాంసాహారి చేపల కలకలం నెలకొంది. మత్స్యకారులు వలలు వేసినప్పుడు టన్నుల కొద్దీ ఆర్మర్డ్ సెల్ఫిన్ క్యాట్ ఫిష్ అనే ఓ విచిత్రమైన చేపలే చిక్కుతున్నాయి. ఇవి సాధారణ చేపలు కావు. వీటిని డెవిల్ ఫిష్, లేక రాకాసి చేపలు అంటారు. ఇప్పుడు ఇవి ఇతర చేపలను నాశనం చేస్తూ తీవ్రంగా విస్తరిస్తున్నాయి. చర్లపల్లి చెరువు వంటి నీటి వనరుల్లో ఈ డెవిల్ ఫిష్ అనూహ్యంగా పెరిగిపోతుండడం, ఇతర జీవజాతుల కోసం ముప్పు సంకేతం. మత్స్యశాఖ అధికారులు దీన్ని ప్రాణాంతకంగా పేర్కొంటున్నారు. ఈ చేపలు లారీ కారిడ్ కుటుంబానికి చెందినవి. ఇవి ఇతర చేపల గుడ్లను, పిల్లలను తినేస్తూ పరిసరజలాల్లో ఏకంగా దేనినైనా తినే శక్తిని కలిగి ఉన్నాయి. ఒకసారి ఈ చేపలు చేరిన నీటిలో, మరెంత మంచి విత్తన చేపలు వేసినా అవి బతకలేవు. ఈ డెవిల్ ఫిష్ వాటిని తినేసి




స్వయంగా పెరిగిపోతాయి. దీనివల్ల మిగిలిన సంప్రదాయ చేపల జాతులు అంతరించి పోతున్నాయని మత్స్యకారులు అంటున్నారు. వీటి అత్యాధునికమైన లక్షణం.. ఇవి తక్కువ ఆక్సిజన్ ఉన్న నీటిలో కూడా జీవించగలవు. అంతే కాదు, నీటికి బయటకు వచ్చినా, కొంత సమయం పాటు గాలిని నేరుగా పీల్చుకుంటూ బతికే శక్తి వీటిలో ఉంది. ఇది ఒక విధంగా చెరువుల టెర్మినేటర్ లా పనిచేస్తోంది. ఈ ప్రత్యేకతలే వీటిని మరింత ప్రమాదకరంగా మార్చాయి. చాలా మంది మత్స్యకారులు వలలు వేసిన ప్రతిసారీ ఈ చేపలే ఎక్కువగా పడుతుండటంతో, వారి ఆదాయ మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ చేపలు అసలు మన చెరువుల్లోకి ఎలా వచ్చాయి? అనేది మరో ఆసక్తికర ప్రశ్న. సమాచారం ప్రకారం, మొదట ఇవి అక్వేరియమ్ చేపలుగా బయట దేశాల నుంచి దిగుమతి అయ్యాయి. అప్పుడు పెద్దవవుతున్న కొద్దీ కొంతమంది వాటిని కాలువల్లోకి వదిలేశారు. అక్కడి నుంచి చిన్నకాలువల ద్వారా చెరువుల్లోకి ప్రవేశించాయి. ఇప్పుడు పరిస్థితి అదుపు తప్పే దిశగా సాగుతోంది. వీటిని ప్రభుత్వ వైపు నుంచి సరఫరా చేసిన మంచి విత్తన చేపలు తినేస్తుండటంతో ప్రభుత్వ పెట్టుబడులే నష్టమవుతున్నాయి. ఇదే విషయంపై మత్స్యకారులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వలల్లో మనకు అవసరమైన రొయ్యలు, బంగరు తీల, కొరమెన, తిలపియా వంటి చేపల బదులు ఇప్పుడు ఈ ఆక్రమణ చేపలే పడుతున్నాయని వాపోతున్నారు. బజార్లో ఇవి విలువ ఉండకపోవడంతో అమ్ముడుపోయే అవకాశాలు తక్కువ. పైగా ఇంట్లో తినే అలవాటు కూడా లేదు. దీంతో ఆ చేపలను రోడ్లపైకి తీసి కాల్చేస్తున్నారు, చంపేస్తున్నారు. ఇది చూస్తుంటే గుండెను కలిచివేసే దృశ్యం. కానీ మిగిలిన చేపల రక్షణకై ఇది తప్పనిసరి చర్యగా మారిందని వారి మాట. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ డెవిల్ ఫిష్ నాశనం చేసే విధానాన్ని పటిష్టంగా అర్థం చేసుకొని, వాటిని పూర్తిగా తొలగించే వ్యూహం రూపొందించాలి. అవసరమైతే శాస్త్రీయంగా తగిన మందులు, వ్యర్థజల నియంత్రణ చర్యలు చేపట్టాలి. మత్స్యకారులకు మార్గనిర్దేశం చేయాలి. ఒక వేళ ఇది నిర్లక్ష్యం చేస్తే, తెలంగాణ రాష్ట్రంలోని చాలా చెరువులు భవిష్యత్తులో చేపలేని నీటి బావులుగా మారే ప్రమాదం ఉందని కొందరి అభిప్రాయం. పర్యావరణం, జీవవైవిధ్యం, గ్రామీణ జీవనోపాధి.. ఇవన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి. ఒకటిపై ముప్పు వస్తే అన్నిటిపై ప్రభావం పడుతుంది. చర్లపల్లి చెరువు ఘటన ఇప్పటికైనా సైరన్ లా ప్రభుత్వానికి, పర్యావరణ నిపుణులకు హెచ్చరికలా ఉండాలి. మత్స్యకారులు లాంటివారు రోజూ జీవనోపాధికోసం చెరువులోకి వెళ్లి ఈ రాకాసి చేపల ముప్పుతో ఎదురైతే, వారి జీవితం నరకంగా మారిపోతుంది. మొత్తానికి, చెరువుల్లోకే చొచ్చుకుపోయిన ఈ డెవిల్ ఫిష్ అన్నిటికంటే ముందుగా మన తెలివిని పరీక్షిస్తున్నాయి. మనం శాస్త్రీయంగా స్పందిస్తే తప్ప, భవిష్యత్తులో మన పిల్లలు చేపలంటే ఫోటోలే చూస్తారు తప్ప చెరువుల్లో కాదు. అందుకే ఈ రాకాసి చేపలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ నగరాన్ని రాకాసి చేపలు భయపెడుతున్నాయని ఒక్క మాటలో చెప్పవచ్చని మత్స్యకారుల మాట.

# నేడు ప్రేక్షకుల ముందుకు కన్నప్ప

## అద్భుతమైన చిత్రం అంటూ నిర్మాత కోన వెంకట్ కితాబు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కన్నప్ప' జూన్ 27న శుక్రవారం ప్రేక్షకుల ముందుకురానుంది. భారీ తారాగణంతో రూపొందిన ఈ చిత్రంపై మంచు విష్ణు, మోహన్‌బాబులు భారీ ఆశలు పెట్టుకున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ మూవీ నేటి తరానికి సందేశాత్మకం కావాలన్న ఆలోచనతో నిర్మించారు. ఇదిలావుంటే టాలీవుడ్ నిర్మాత కోన వెంకట్ రివ్యూ ఇచ్చారు. సినిమా కంటెంట్ తననెంతో ఆకట్టుకుందని పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' ముందుగానే చూడడం నాకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నాను. సినిమా కంటెంట్ ఆసక్తికరంగా ఉంది. ఇందులో ఆశ్చర్యపరిచే సన్నివేశాలు ఎన్నో ఉన్నాయి. చివరి అరగంట ప్రేక్షకులు మంత్ర ముగ్ధులవుతారు. ప్రభాస్ దీనికి ప్రత్యేక ఆకర్షణ. చివరి 20 నిమిషాల్లో విష్ణు అద్భుతంగా నటించారు. ప్రేక్షకులంతా ఆయన నటన గురించి కచ్చితంగా మాట్లాడుకుంటారు. ఎన్నో సంవత్సరాల తర్వాత మోహన్‌బాబు కూడా అందరికీ గుర్తుండిపోయే పాత్రలో కనిపించారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుందని.. ఈ కష్ట సమయంలో ఇండస్ట్రీకి మరిన్ని లాభాలు అందిస్తుందని ఆశిస్తున్నా' అని పోస్ట్ పెట్టారు. విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా సిద్ధమైంది. దాదాపు పదేళ్లుగా ఆయన దీనికోసం వర్క్ చేశారు. ముకేశ్ కుమార్‌సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో ఆయన టైటిల్ పాత్ర పోషించగా.. రుద్రగా ప్రభాస్, కిరాతగా మోహన్‌లాల్, శివుడిగా అక్షయ్‌కుమార్, పార్వతిగా కాజల్ అగర్వాల్ నటించారు. భారీ బ్జడెట్‌తో మోహన్‌బాబు దీన్ని నిర్మించారు. ఇందులో ఆయన మహదేవశాస్త్రిగా ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. 182 నిమిషాలు అంటే 3 గంటల 2 నిమిషాలు రన్‌టైమ్‌తో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది.




# కన్నప్ప టీమ్‌కు విషెస్ చెప్పిన మనోజ్

భారీ అంచనాల మధ్య పాన్ ఇండియా మూవీగా విడుదలవుతున్న 'కన్నప్ప' చిత్ర బృందానికి సినీ నటుడు మంచు మనోజ్ శుభాకాంక్షలు చెప్పారు. సినిమా భారీ విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్‌వేదికగా పోస్ట్ పెట్టారు. 'కన్నప్ప' చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్. ఈ సినిమా కోసం నాన్న, ఆయన టీమ్ ఎన్నో ఏళ్లు ఎంతో శ్రమను, ప్రేమను పెట్టింది. ఇది బ్లాక్ బస్టర్ హిట్ కావాలని ప్రార్థిస్తున్నా. మా లిటిల్ ఛాంప్స్ అరి, వివి, అవ్రామ్‌ల అందమైన జ్ఞాపకాలను బిగ్ స్క్రీన్‌పై చూడాలని ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నా. తనికెళ్ల భరణిగారి జీవితకాల కల జీవం పోసుకుని, శుక్రవారం విడుదలకానుండటం సంతోషంగా ఉంది. మంచి మనసున్న ప్రభాస్‌గారు, లెజెండరీ నటులు మోహన్‌లాల్ గారు, అక్షయ్‌కుమార్ గారు, ప్రభుదేవా గారు ఇలా ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా. వీళ్లంతా ఈ సినిమా కోసం చేసిన సాయం, చూపించిన ప్రేమ, నమ్మకం ఎంతో గొప్పవి. ఎప్పుడెప్పుడు సినిమా చూద్దామా? అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ ప్రయాణానికి ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. మంచు మనోజ్ పెట్టిన పోస్టులో ఎక్కడా కూడా తన సోదరుడు, 'కన్నప్ప' కథానాయకుడు మంచు విష్ణు పేరును ప్రస్తావించకపోవడం గమనార్హం.





# కన్నప్పకు ఎపిలో టిక్కెట్ల రేట్లు పెంపు

అనేక అవాంతరాలను దాటుకుని మంచు విష్ణు కన్నప్ప సినిమా ఎట్టకేలకు విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ సైతం బుధవారం ప్రారంభమయ్యాయి. అయితే ఈ మూవీ టీంకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కన్నప్ప సినిమా టికెట్ రేట్ల పెంపునకు ప్రత్యేక అనుమతిని ఇచ్చింది. దీంతో మల్టీప్లెక్స్ మరియు సింగిల్ స్క్రీన్స్ లో రూ.50 వరకు పెరగనున్నాయి. పది రోజుల పాటు పెరిగిన రేట్లు చలామణిలో ఉండేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే.. హయ్యర్ క్లాస్ టికెట్లకు మాత్రమే ఈ రేట్ల పెంపు వర్తించ నుంది. కింది క్లాస్ టికెట్ రేట్లు యధాతదంగానే ఉండనున్నాయి. దీంతో ఈ టికెట్ రేట్ల పెంపు అనంతరం సింగిల్ స్క్రీన్లలో టికెట్ ధర ?206.50, మల్టీప్లెక్స్‌లలో ?236 కానున్నాయి. ఈ రేట్ల పెరుగుదల వల్ల కన్నప్ప మేకర్స్‌కు చాలా ఉపశమనం లభించనుంది. కాగా తెలుగు ఫిల్మ్ చాంబర్ ద్వారా టికెట్ ధరల పెంపు కోసం ఏపీ గవర్నమెంట్ కు మంచు విష్ణు దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం స్పందించి రేట్ల పెంపుకు అనుమతినిస్తూ జీవో ఇచ్చింది.

# శరరవేగంగా పెద్ద షూటింగ్

## త్వరలో జాయిన్ కానున్న జాన్వీ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమా పెద్ది. మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పించగా సుకుమార్ రైటింగ్స్ తో కలిసి వృద్ధి సినిమాస్ బ్యానర్ పై సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. స్పోర్ట్స్ ప్రధాన అంశంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను బుచ్చి బాబు భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటిస్తోంది. ఆ మధ్య రిలీజ్ చేసిన పెద్ది ఫస్ట్ గ్లిమ్స్ ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో చెప్పక్కర్లేదు. మరోవైపు ఈ సినిమా షూటింగ్ ను చక చక చేసేస్తున్నారు. కొంత కాలంగా హైదరాబాద్ లోని రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ మధ్య యాక్షన్ సీన్స్ ఫినిష్ చేసారు. అలాగే టాకీ పోర్షన్ సీన్స్ కూడా చేస్తున్నారు. హీరోయిన్ జాన్వీ కపూర్ జూలై 12న పెద్ది షూటింగ్‌లో తిరిగి జాయిన్ కానుంది. ఆ సమయంలో జాన్వీపై కొన్ని కీలకమైన రొమాంటిక్ సన్నివేశాలు మరియు రెండు పాటలను షూట్ చేయబోతున్నారు. ఇంకా దాదాపు 40 రోజుల చిత్రీకరణ మిగిలి ఉంది. హైదరాబాద్ లో షూటింగ్ ముగించి ఈ నెలాఖరు నుంచి ఢిల్లీలో షూటింగ్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷–లాన్ చేసారు. దాదాపు ఓ ఒక వారం పాటు అక్కడ కీలక సీన్స్ తీయబోతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్సీ 16కి సంబంధించిన వర్క్ మొత్తం ఆగస్టు లోపు ఫినిష్ చేయాలని టా÷–గ్గ÷ట్‌గా పెట్టుకున్నారట. ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న పెద్ది 2026 మార్చి 27 వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది.




# ఎన్టీఆర్ చేతిలో మురుగ ది లార్డ్ బుక్

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.




# ఎన్టీఆర్, హృత్రిక కాంబో వార్-2 కౌంట్ డౌన్ స్టార్ట్

హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'వార్ 2' అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నారు. కియారా అద్వాణీ కథానాయిక. ఈ స్పై థ్రిల్లర్ కోసం సినీప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరో 50 రోజుల్లో ఇది విడుదల కానున్న నేపథ్యంలో చిత్రబృందం కౌంట్‌డౌన్ మొదలుపెట్టింది. సినిమాలోని ప్రధాన నటీనటుల సరికొత్త పోస్టర్లను సోషల్‌మీడియాలో పంచుకుంది. ఈ ప్రచార చిత్రాలను అభిమానులతో పంచుకున్న ఎన్టీఆర్.. 'బెట్ కాస్తున్నా.. ఇలాంటి వార్‌ను మీరెప్పుడూ చూసి ఉండరు. కౌంట్‌డౌన్ మొదలుపెట్టండి' అని పేర్కొన్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఆరో చిత్రమిది. 2019లో విడుదలైన 'వార్'కు కొనసాగింపుగా ఇది రూపొందుతోంది. ఆగస్టు 14న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ఈ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రాన్ని ఉద్దేశించి దర్శకుడు అయాన్ ముఖర్జీ ఇటీవల స్పందించారు. 'వార్'కు కొనసాగింపుగా వస్తోన్న చిత్రం కావడంతో 'వార్ 2' విషయంలో నాపై ఎంతో బాధ్యత ఉంది. ఇది నాకు దొరికిన గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ఇలాంటి భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనందుకు ఆనందిస్తున్నా. ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకొని దీనిని భారీ స్థాయిలో తీర్చిదిద్దుతున్నా' అని చెప్పారు. 'వార్ 2'కు సంబంధించిన సాంగ్ చిత్రీకరణలో భాగంగా గురువారం ఎన్టీఆర్ ముంబయి చేరుకున్నారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో ఆయన్ని ఫొటోగ్రాఫర్లు క్లిక్ మనిపించారు. ఈక్రమంలో ఆయన చేతిలోని 'మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్' పుస్తకం అందరి దృష్టినీ ఆకర్షించింది.



# వెలుతురు


రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

శుక్రవారం 27 జూన్ 2025


## అర్బన్ ఫారెస్టుల అభివృద్ధికి కృషి

- పచ్చదనం కోసం ప్రత్యేక కార్యాచరణ



**హైదరాబాద్,జూన్26( వెలుతురు):**

హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న అర్బన్ ఫారెస్ట్ బ్లాక్‌లను అభివృద్ధి చేస్తున్నారు. పచ్చదనంలో భాగంగా పార్కులకు మహర్దశ కలుగనుంది. హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్ట్ పార్కులు గా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. నగరం చుట్టూ వివిధ ప్రాంతాల్లో 189 అర్బన్ ఫారెస్ట్ బ్లాక్ లు ఉండగా, 45 బ్లాక్ లను పార్కులుగా అభివృద్ధి చేస్తున్నామని, వీటిలో 17 పార్కులు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. దశల వారీగా వీటిని అభివృద్ధి చేస్తామంటున్నారు. అర్బన్ ఫారెస్ట్?పార్కులను అభివృద్ధి చేయడం వల్ల ప్రజలకు విహార కేంద్రాలుగా ఉపయోగపడతాయని, ఫ్యామిలీతో వెళ్లి గడపడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. అలాగే నగరంలో పచ్చదనం పెంచడంపై హెచ్‌ఎండీఏ దృష్టి పెట్టింది. ముఖ్యంగా ఔటర్ రింగ్‌రోడ్, నేషనల్‌హైవేస్, ట్రిపుల్‌ఆర్‌వరకు ఆయా ప్రాంతాల్లో పచ్చదనాన్ని విస్తరించేందుకు ప్రణాలిక సిద్ధం చేసింది. త్వరలో నిర్వహించనున్న వనమహోత్సవంలో భాగంగా 4.5 కోట్ల మొక్కలు నాటాలని అర్బన్ ఫారెస్టీ ఆఫీసర్లు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గతేడాది వనమహోత్సవం కింద 6.8 కోట్ల మొక్కలు నాటామని, ఇది మంచి ఫలితాలు ఇవ్వడంతో ఈసారి 4.5 కోట్ల మొక్కలు నాటాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. వన మహోత్సవం కోసం 42 హెచ్‌ఎండీఏ నర్సరీల్లో వివిధ రకాలకు చెందిన 5 కోట్ల మొక్కలు పెంచుతున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు పంపిణీ కార్యక్రమాల్లో బల్దియా, టీజీఐఐసీ, ఎఫ్డీసీ, మెట్రోరైల్ వంటి సంస్థలను భాగస్వామ్యం చేయనుంది. వన మహోత్సవం కోసం కోర్ అర్బన్ ఏరియాలతో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల ప్రతి సంవత్సరం 5 నుంచి 6 కోట్ల మొక్కలను పెంచుతున్నట్టు హెచ్‌ఎండీఏ అర్బన్ ఫారెస్టీ అధికారులు స్పష్టం చేశారు. ఇందులో స్థానిక జాతులతో పాటు, వివిధ రకాల పూలు, అటవీ మొక్కలు, పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలు ఉన్నాయంటున్నారు. ఇండ్లలో పెంచుకునే పూల మొక్కలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

- మరో నాలుగు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణలు చేపడతాం
- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడి




**విజయవాడ,జూన్26( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హార్బర్లు, పోర్ట్‌ల నిర్మాణంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఏడాది కాలంలో వీటిని పూర్తి చేసి ప్రారంభించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఫేజ్ టూ కింద మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లలో కూడా నిర్మాణ పనులు చేపడతామని వివరించారు. 950 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ప్రతి 50 కిలోమీటర్లకు షిప్పింగ్ బోట్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. గురువారం ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ జెడ్. శివప్రసాద్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడారు. భోగాపురం విమానాశ్రయం పనులు 78శాతం పూర్తయ్యాయని.. ఈ ఏడాదిలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రకటించారు. రూ.595 కోట్లతో విజయవాడ విమానాశ్రయాన్ని కూడా అన్ని స్థాయిలో అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలోనే నూతన నిర్మాణాలను, నూతన భవనాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయవాడ, కడప, తిరుపతి, కుప్పం విమానాశ్రయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. భూసేకరణ ఇతర సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించామని అన్నారు. అమరావతిలో అతిపెద్ద విమానాశ్రయం నిర్మాణానికి అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. మూడేళ్లలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సాయంతో ఏపీ ÷బైర్ నెట్‌ని పూర్తిగా పునరుద్ధరిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేసిన ప్రాజెక్ట్‌లను ఈ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని స్పష్టం మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేశారు.

## సత్వరంగా ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం

- జలహారతి కార్పోరేషన్ ఏర్పాటు

**అమరావతి,జూన్26( వెలుతురు):**

ఆంధప్రదేశ్ ప్రభుత్వం జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసింది. విజయవాడ కేంద్రంగా జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది పోలవరం- బనకచర్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్పొరేషన్. అలాగే ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేందుకూ పని చేస్తుంది. విజయవాడలో జలవనరుల శాఖ కార్యాలయంలో 'జలహారతి' కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటైంది. బనకచర్లతోపాటు ఇతర ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసేలా ఈ సంస్థకు బాధ్యతలు అప్పగించింది ఏపీ ప్రభుత్వం. కాగా, తెలుగు రాష్టాల్లో పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు వివాదంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు చంద్రబాబు సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. తెలంగాణ ప్రభుత్వం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ నీళ్లను ఏపీ దోచుకుపోవాలని చూస్తోందంటూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్టు కోసం తాజాగా జలహారతి కార్పొరేషన్ లిమిటెడ్ ని ఏపీ సర్కార్ ఏర్పాటు చేసింది. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి జలాలను రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. అయితే దీనిపై తెలంగాణ సర్కార్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి. అమరావతి కేంద్రంగా పనిచేయనున్న ఈ సంస్థను 100 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్నట్టు సర్కార్ పేర్కొంది. ఈ సంస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఛైర్మన్‌గా, జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వైస్ ఛైర్మన్‌గా, ముఖ్య కార్యదర్శి సీఈవోగా బాధ్యతలు చేపట్టనున్నారు.

# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

- పదేళ్లయినా నేటికీ అమలు కాని నిర్ణయం
- జనాభా లెక్కల తరవాతే డీలిమిటేషన్ ఛాన్స్




**న్యూఢిల్లీ,జూన్26( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి. ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.

## తేజేశ్వర్ హత్యలో సంచలన విషయాలు

- కదలికలు కనిపెట్టేందుకు బైకుకు జిపిఎస్ అమరిక
- వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నడానే హత్య
- వివరాలు వెల్లడించిన గద్వాల ఎస్పీ






**గద్వాల,జూన్26( వెలుతురు):**

భార్య కామదాహానికి బలైన తేజేశ్వర్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. తేజేశ్వర్ కదలికల కోసం బైకుకు జిపిఎస్ అమర్చినట్లుగా గుర్తించారు. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడనే ప్రైవేట్ సర్వేయర్ తేజేశ్వర్‌ను ఆయన భార్య ఐశ్వర్య హత్య చేయించినట్లు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం గద్వాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన కీలక విషయాలను ఆయన వెల్లడించారు. వివాహమైన నెలకే ప్రియుడు, బ్యాంక్ మేనేజర్ తిరుమల్‌రావుతో కలిసి ఐశ్వర్య కుట్ర చేసినట్లు తెలిపారు. సుపారీ గ్యాంగ్ సాయంతో భర్తను చంపించినట్లు వివరించారు. 'ఈనెల 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఈనెల 21న గాలేరు- నగరి కాల్వలో ఆయన మృతదేహం లభ్యమైంది. గతేడాది డిసెంబర్‌లో ఐశ్వర్య-తేజేశ్వర్‌కు నిశ్చితార్థం జరిగింది. అప్పటి నుంచే తేజేశ్వర్‌ను హతమార్చేందుకు తిరుమల్‌రావు, ఐశ్వర్య కుట్ర చేశారు. ఈ హత్యకు తిరుమల్‌రావు సుపారీ ఇచ్చారు. బ్యాంకులో రుణం కోసం తన వద్దకు వచ్చిన నగేశ్‌తో ఒప్పందం చేసుకున్నాడు. తేజేశ్వర్ కదలికలు తెలుసుకునేందుకు అతడి బైక్‌కు జీపీఎస్ అమర్చారు. పొలం గురించి మాట్లాడదామని నిందితులు తేజేశ్వర్‌ను కారులో తీసుకెళ్లి వేటకొడవళ్లతో హతమార్చారు. మృతదేహాన్ని గాలేరు-నగరి కాలువలో పడేశారు. నిందితులు ఇటీవల మేఘాలయలో జరిగిన హనీమూన్ మర్డర్ కేసు గురించి చర్చించుకున్నారు. ఆ తరహాలో దొరక్కూడదని మాట్లాడుకున్నారు. ఐశ్వర్యను రెండో పెళ్లి చేసుకోవాలని తిరుమల్‌రావు ప్రణాళిక రచించాడు. హత్య తర్వాత తిరుమల్‌రావు, ఐశ్వర్య లద్దాఖ్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఐశ్వర్య తల్లితో తిరుమల్‌రావుకు వివాహేతర సంబంధం ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 8 మంది నిందితులను అరెస్ట్ చేశామ ఎస్పీ తెలిపారు.


# ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు

- నెలరోజుల పాటు ఆషాఢమాస వేడుకలు
- తొలిసారెను సమర్పించిన ఇవో దంపతులు



**విజయవాడ,జూన్26( వెలుతురు):**

ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారె మహోత్సవం కొనసాగుతోంది. స్వర్ణాభరణాలతో పసిడికాంతులు వెదజల్లే కనకదుర్గమ్మను ఆడపడుచుగా భావించి భక్తులు సారెను తీసుకొస్తున్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాఢ మాసం సందర్భంగా..గురువారం నుంచి జులై 24 వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శీనానాయక్ దంపతులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఇంద్రకీలారి నకదుర్గమ్మ ఆలయం లో గురువారం నుంచి నెల రోజులపాటు వారాహి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఈవో శీనానాయక్ దంపతులు తొలి సారెను సమర్పించారు. మేళతాళాలతో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారికి సారే సమర్పించారు. పసుపు, కుంకుమ, పువ్వులు, గాజులు, చలిమిడి, గోరింటాకు అమ్మవారికి శేష వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఈవో శీనానాయక్ మీడియాతో మాట్లాడారు. తమ చేతుల మీదుగా అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని తమ పుట్టింటికి రమ్మని వేడుకుంటూ సారె సమర్పించామన్నారు. ఆషాఢ మాసంలో నెల రోజులపాటు అంగరంగ వైభవంగా సారే సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. తెలంగాణ నుంచి అమ్మవారికి ఈనెల 29వ తేదీన బంగారు బోనం సమర్పిస్తారని చెప్పుకొచ్చారు. ఈ మాసంలోనే అమ్మవారికి శాఖాంబరి ఉత్సవాలు జరుగుతాయన్నారు. జులై 8 , 9, 10 తేదీల్లో శాకంబరీ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ఈరోజు నుంచి నెల రోజులపాటు ఇంద్రకీలాద్రిపై వారాహి ఉత్సవాలు జరుగుతాయని ఈవో శీనానాయక్ వెల్లడించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు భక్తులు సారెను సమర్పించడం ఆనవాయితీ. తెలుగు రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కర్ణాటక నుంచీ దుర్గమ్మకు భక్తులు సారె సమర్పిస్తారు. మహామండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి పూజలు చేస్తారు. మూలవిరాట్ దర్శనం అనంతరం ఉత్సవమూర్తికి సారెను సమర్పిస్తారు. కాగా, వైదిక కమిటీ సూచనల మేరకు హోమ గుండాలు, భక్తులు కూర్చునేందుకు తివాచీలు ఏర్పాటు తదితర అంశాలపై ఈవో శీనా నాయక్ ఇప్పటికే అధికారులకు పలు సూచనలు చేశారు. వారాహి అమ్మవారి నవరాత్రుల గురించి ప్రచారం చేసి విజయవంతం చేయాలని పలు విభాగాలకు ఆదేశాలిచ్చారు. వారాహి ఉత్సవాలు జులై 24వ తేదీ వరకూ నిర్వహించనున్నారు.



## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు కోటి విరాళం

**తిరుమల,జూన్26( వెలుతురు):**

తితిదే ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు గూగుల్ వైస్ ప్రెసిడెంట్, ఎన్‌ఆర్‌ఐ తోట చంద్రశేఖర్ రూ.కోటి విరాళం అందించారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి దీనికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను బీఆర్ నాయుడు అభినందించారు. మరోవైపు అమలాపురం వాసి నిమ్మకాయల సత్యనారాయణ తితిదేకు 2వేల హెల్మెట్లను అందించారు. తితిదే ఛైర్మన్‌ను కలిసి రూ.15లక్షల విలువైన హెల్మెట్లను విరాళంగా అందజేశారు.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com